



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
19వ వసంతంలోకి ...
గ్రేటర్ హైదరాబాద్
మంగళవారం 3 మార్చి 2026 పేజీలు 12

## బస్తీ దవాఖానను సందర్శించిన కలెక్టర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః బస్తీ దవాఖానకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. ఆదివారం బి.జె. ఆర్.నగర్ బస్తీ దవాఖానను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి, కేంద్రంలో సమయ పాలన,సమగ్ర కార్యకలాపాల నిర్వహణ తీరును పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మెడికల్ చెకప్ చేయించుకుని జ్వరం,జలుబు ఉండడంతో వైద్యాధి కారినుంచి తగిన మందులను అం దుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణంలో తగిన మార్పులు రావడంతో జిల్లాలో ఉన్న అన్ని

మిగతా 2లో

## విద్యుత్ మీటర్ రీడర్స్ ధర్నా




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః తెలంగాణ రాష్ట్ర విద్యుత్‌మీటర్ రీడర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో ధర్నా నిర్వహించారు. దోమకొండ సునిల్‌కుమార్,గుమ్మడి వెంకటేశ్వర్లు, అమృతం శ్రీనివాస్, వడ్ల బ్రహ్మం,గడ్డం చిరంజీవి,మం చాల సుధాకర్ ఈ ధర్నాను సమన్వయం చేసారు. రాష్ట్రవ్యాప్తంగా టీజీఎస్‌పీడీసీఎల్-పరిధిలో పనిచేస్తున్న 1600 మంది కార్మికులు ఈ ధర్నాలో పాల్గొన్నారు. 25సంవత్సరాలుగా విద్యుత్ సంస్థను నమ్ముకుని మీటర్ రీడింగ్ చేస్తున్నారు ఉద్యోగులు. సంస్థలో ఇతర అవసరమైన సేవలను కూడా అందిస్తున్నారు ఈ ఉద్యోగులు. జీవో నెంబర్ 11ను అమలు చేయాలని ఉద్యోగసంఘాల నేతలు కోరారు.పనిదినాలకు యాజ మాన్యం కుదించిందన్నారు.ప్రతినెల 16వరకు మీటర్ రీడింగ్ పని ఉండేదని,కానీ ఇప్పుడు పనిదినాలను తగ్గించారని అన్నారు.జీతం కూడా తక్కువ ఇస్తున్నారని తెలిపారు. నెలకు రూ.5లేదా రూ.6వేలే వస్తున్నాయని అధ్యక్షుడు దోమకొండ సునిల్‌కుమార్ తెలిపారు. టీజీఎన్‌పీడీసీఎల్-లో రూ.20వేల జీతం ఇస్తున్నారని ఆయన పేర్కొన్నారు. టీజీఎస్‌పీడీసీఎల్ ద్వారా సుమారు 1కోటి మీటర్ల రీడింగ్‌లను ఉద్యోగులు తీసుకోవడం జరుగుతుందన్నారు. 50శాతం ఉద్యోగులు డిపార్ట్‌మెంట్ ద్వారా 50శాతం మీటర్ రీడింగ్ ఉద్యోగుల ద్వారా కాంట్రాక్ట్ బేసిస్‌లో నిర్వహిస్తున్నారని ప్రధానకార్యదర్శి గుమ్మడి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.ఎన్ని వినతిపత్రాలను సమర్పించినా యాజమాన్యం స్పందించకపోవడంతోనే ధర్నాకు దిగామని చిరంజీవి పేర్కొన్నారు.ఈఎస్‌ఐ, పీఎఫ్ సౌకర్యాలు కార్మికులకు యాజమాన్యం కల్పించలని నేతలు కోరారు.జీఓనెం 11ను అమలు చేసి కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని కోరారు.ఐటీఐ విద్యార్హత ఉన్నవారికి సబ్‌స్టేషన్‌లో ఉన్న ఖాళీ ఉద్యోగాల్లో భర్తీ చేయాలని కోరారు. విద్యార్హతను బట్టి పదోన్నతులు కల్పించాలని నేతలు డిమాండ్ చేసారు. ఈ ధర్నాకు ఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, కుందారం గణేషాచారి, జాజుల శ్రీనివాస్‌గౌడ్ సంఘీభావం తెలిపారు

## 6న రాష్ట్రవ్యాప్త తరగతుల బహిష్కరణ

- రూ.8 వేల కోట్ల ఫీజు బకాయిలు విడుదల చేయాలి
- కలెక్టరేట్లు, ఆర్డీవో ,ఎంఆర్ఓ కార్యాలయాల ఎదుట నిరసనలు
- ఫీజు రియంబర్స్‌మెంట్ పథకం ఎత్తేసే కుట్రలు
- పేదల చదువులను ముఖ్యమంత్రి ఓర్వడం లేదు
- రూ.5 వేల కోట్లు కేటాయించి ఒక్క పైసా విడుదల చేయలేదు
- పక్క రాష్ట్రంలో రెండు దఫాలుగా రూ .1500 కోట్లు విడుదల
- 15 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరం
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఆగ్రహం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : విద్యార్థుల ఫీజుల బకాయిలు రూ. 8 వేల కోట్లను వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఈనెల 6న రాష్ట్రవ్యాప్త తరగతుల బహిష్కరణకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య పిలుపునిచ్చారు. సోమవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో 18 బీసీ సంఘాల నేతలతో బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు పగిళ్ల సతీష్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆర్ కృష్ణయ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ ను ఎత్తివేసే కుట్రలో భాగంగానే 15 లక్షల మంది పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని ఆరోపించారు. గత ప్రభుత్వ ఐదువేల కోట్లు, రేవంత్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యాక రూ.3 వేల కోట్లు బకాయిలుగా పేరుకుపోయాయి అన్నారు. ముఖ్యమంత్రి బీసీ కులాలు చదివితే ఓరవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తన తీరు మార్చుకోకుంటే రేవంత్ రెడ్డిని వదిలిపెట్టమని హెచ్చరించారు. విద్యార్థుల కోసం మరో రూ . 6000 కోట్లు అప్పు తెస్తే ఎవరు అడ్డుకుంటారని ప్రశ్నించారు. గత మూడేళ్లలో నాలుగు శాఖల ద్వారా ఏటా బడ్జెట్లో రూ .5000 కోట్లు కేటాయించి ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని అన్నారు. ఎస్సీ ,ఎస్టీ, మైనారిటీ, బీసీల చదువుల కోసం కేంద్రం కేటాయిస్తున్న నిధులు ఏమయ్యాయని నిగ్గదీశారు. కమిషన్ల కోసం కాంట్రాక్టర్లకు వేలకోట్ల బిల్లులు చెల్లిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, విద్యార్థుల బకాయిలు ఎందుకు ఇవ్వదని అడిగారు. అన్ని పార్టీల విద్యార్థి సంఘాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాలు జేఏసీగా ఏర్పడి నిరసనలో పాల్గొనాలని కోరారు. అన్ని కలెక్టరేట్లు, ఆర్డిఓ, ఎంఆర్ఓ కార్యాలయాల ఎదుట విద్యార్థులతో కలిసి భారీ ఎత్తున నిరసన తెలపాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేశం, బీసీ సంఘం అధ్యక్షుడు రాజేందర్, బలహీనవర్గాల హాస్టల్స్ అధ్యక్షుడు మోడీ రాందేవ్, బీసీ కులాల ఐక్యవేదిక అధ్యక్షుడు అనంతయ్య, కిషోర్ యాదవ్, నిఖిల్ పటేల్, మేకల శ్రీనివాస్ యాదవ్, నవ కుమార్ ,అంజి గౌడ్, రఘుపతి, నరేష్ గౌడ్, బాలయ్య ,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణి అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి

### అధికారులను ఆదేశించిన కమిషనర్ ఆర్ వి కర్ణన్



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, విన్నపాలను సత్వరమే పరిష్కరించాలని జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ అధికారులను ఆదేశించారు.సోమవారం జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ , అదనపు కమిషనర్ లు , విభాగాల ఉన్నతాధికారులతో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులు స్వీకరించారు.హెడ్ ఆఫీస్ లో నిర్వహించిన ప్రజావాణి కి 35, ఆరు జోన్ల కు సంబంధించి 32 మొత్తం 67 ఫిర్యాదులు,వినతులు పౌరుల నుంచి అందాయి. ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులకు కమిషనర్**ఆదేశాలు జారీ చేశారు.** ఈ సందర్భంగా జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ మాట్లాడుతూ... ప్రజావాణి లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.విభాగాల వారీగా వచ్చిన ఫిర్యాదులు, వినతులను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు .కార్యక్రమంలో అదనపు కమిషనర్ లు రవి కిరణ్, సత్యనారాయణ, విజిలెన్స్ ఏఎస్పీ నరసింహా రెడ్డి, సీసీపీ శ్రీనివాస్ ,భూ సేకరణ ప్రత్యేక కలెక్టర్ రమాదేవి,జాయింట్ కమిషనర్ లు జయంత్, రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు. .

# మియాపూర్‌లో చైన్ స్నాచింగ్ కేసును ఛేదించిన పోలీసులు

## నిందితుల అరెస్ట్ - 10 గ్రాముల బంగారం స్వాధీనం



మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన చైన్ స్నాచింగ్ కేసును పోలీసులు చేదించి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా మియాపూర్ ఇన్‌స్పెక్టర్ రమేష్ నాయుడు వివరాలు వెల్లడించారు.మెదక్ జిల్లా రామాయంపేట కు చెందిన 36 ఏళ్ల గృహిణి గత నెల 25న మియాపూర్‌లోని వశిష్ట జూనియర్ కళాశాలలో చదువుతున్న తన కుమార్తెను కలిసేందుకు వచ్చారు. అనంతరం మధ్యాహ్నం కళాశాల రోడ్డులో బస్ స్టాప్ వైపు నడుచుకుంటూ వెళ్తుండగా, వెనుక నుంచి బైక్‌పై వచ్చిన ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ఆమె మెడలో ఉన్న సుమారు 70 గ్రాముల మంగళసూత్రం గొలుసు లాగి పరారయ్యారు.ఈ ఘటనలో గొలుసులోని సుమారు 10 గ్రాముల బంగారు భాగాన్ని దుండగులు అపహరించగా, మిగిలిన 60 గ్రాముల భాగం బాధితురాలి చీరలో చిక్కుకుని ఆమె వద్ద మిగిలింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు సాంకేతిక ఆధారాలతో దర్యాప్తు చేపట్టారు.దర్యాప్తులో భాగంగా పైపులైన్ రోడ్ ప్రాంతంలో నివసిస్తున్న ఉత్తరప్రదేశ్, జార్ఖండ్ రాష్ట్రాలకు చెందిన అభయ్ కుమార్ దుబే (30), ఆకాశ్ కుమార్ రాజక్ (18)లను పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. వీరు ఫుడ్ డెలివరీ బాయ్స్‌గా పని చేస్తూ, ఒంటరిగా నడిచే మహిళలను లక్ష్యంగా చేసుకుని చైన్ స్నాచింగ్‌కు పాల్పడుతున్నట్లు విచారణలో వెల్లడైంది. నిందితులు ఉపయోగించిన బైక్‌ను స్వాధీనం చేసుకున్న పోలీసులు, దొంగిలించిన 10 గ్రాముల బంగారు ఆభరణాలు కూడా రికవరీ చేశారు.ఈ సందర్భంగా పోలీసులు ప్రజలకు పలు సూచనలు చేశారు. రోడ్డుపై నడిచేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని కోరారు. ప్రజల సహకారంతోనే ఇటువంటి నేరాలు సమర్థవంతంగా అరికట్టగలమని పోలీసులు తెలిపారు.

# ముూసాపేట పంచశీల పాఠశాలలో హోలీ సంబరాలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట పంచశీల పాఠశాలలో సోమవారం హోలీ పండుగను ఆనందోత్సాహాలతో నిర్వహించారు. విద్యార్థులు పరస్పరం రంగులు పూసుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పాఠశాల ప్రాంగణం మొత్తం రంగుల కాంతులతో కళకళలాడింది. చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని పండుగ ప్రత్యేకతను ఆస్వాదించారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు హోలీ పండుగ ప్రాముఖ్యతను వివరించి, పరస్పర స్నేహభావం ఐక్యతను పెంపొందించే పండుగగా హోలీని జరుపుకోవాలని సూచించారు.

# జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన ప్రారంభం!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః తెలంగాణ రాష్ట్ర హ్యాండ్లూమ్,వీవర్స్ కోపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో చేనేత ప్రదర్శనను పంస్థ కమిషినర్ శైలజా రామయ్యర్ సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ ప్రదర్శన ఇందిరాపార్కు వద్దగల ఎన్టీఆర్ స్టేడియంలో ఈనెల 15వరకు నిర్వహిస్తున్నారు. చేనేత రంగాన్ని అభివృద్ధిచేసే క్రమంలో ఇలాంటి ప్రదర్శనలు చేనేతపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న కుటుంబాలకు చేయూతనిచ్చినట్లవుతుందని ఆమె అన్నారు.జాతీయంగా ఉత్పత్తి అయ్యే అన్నిరకాల చేనేత వస్త్రాలను ప్రదర్శించడం, అమ్మకాలు ఉంటాయని తెలిపారు.

# లులు గ్రూప్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

## 700 మందికి ఇఫ్తార్ బాక్సుల పంపిణీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా లులు గ్రూప్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు నిర్వహించారు. సోమవారం సాయంత్రం హైదరాబాద్ నగరంలోని టోలిచౌకి ప్రాంతంలో ఉన్న మస్జిద్ ఈ కూబా వద్ద ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఉపవాస దీక్షలో ఉన్న ముస్లింలకు ఉపవాస విరమణ కోసం ప్రత్యేకంగా సిద్ధం చేసిన ఇఫ్తార్ బాక్సులను పంపిణీ చేశారు. మొత్తం 700 మందికి ఖర్జూరాలు, పండ్లు, జ్యూస్ ఇతర ఆహార పదార్థాలతో కూడిన ఇఫ్తార్ బాక్సులు అందజేశారు. లులు గ్రూప్ ప్రాంతీయ మేనేజర్ మహ్మద్ షరీఫ్ మాట్లాడుతూ రంజాన్ మాసం ఉపవాసానికి మాత్రమే కాకుండా కరుణ, సహనం, పరస్పర సహకారం వంటి విలువలను ఆచరణలో పెట్టే పవిత్ర కాలమని పేర్కొన్నారు. తమ సంస్థ ఎల్లప్పుడూ సమాజాభివృద్ధికి కట్టుబడి ఉంటుందని తెలిపారు. భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని వెల్లడించారు. హైపర్ మార్కెట్ ఉప ప్రధాన నిర్వాహకుడు విశాల్ కుమార్ మాట్లాడుతూ, ఉపవాస విరమణకు అవసరమైన అన్ని పదార్థాలతో ఇఫ్తార్ బాక్సులను సిద్ధం చేసి పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లులు గ్రూప్ సిబ్బంది, మసీదు పెద్దలు, కమిటీ సభ్యులు స్థానికులు పాల్గొన్నారు.

# బస్తీ దవాఖానను సందర్శించిన కలెక్టర్

**మొదటి పేజీ తరువాయి** :బస్తీ దవాఖానలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంతోపాటు వారికి వైద్యంపట్ల విశ్వాసం కల్పించాలన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల అనుగుణంగా వైద్యాధికారులు సమయ పాలన తప్పక పాటించాలని ఆమె సూచించారు. కేంద్రంలోని అన్ని రిజిస్టర్లను ఆమె సమగ్రంగా పరిశీలించి,అందిస్తున్న సేవలు,ఓ.పి. ప్రక్రియను పరిశీలించారు. ల్యాబ్ పరీక్షలకోసం పంపబడుతున్న నమూనాలు,స్టోర్‌నందు ఔషధ నిల్వలను పరిశీలించారు. దవాఖాన,ప్రాంగణంను ఏప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని వైద్య సిబ్బందికి జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి డా. వర్ష, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలనుంచి నేరుగా ఆర్జీలను స్వీకరించిన జిల్లా అదనపు కలెక్టర్ జి. జితేందర్‌రెడ్డి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసినప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ జి. జితేందర్‌రెడ్డి,ప్రత్యేకంగా డి.ఆర్.ఓ. వెంకటాచారితోకల్సి ।ప్రజలనుంచి నేరుగా ఆర్జీలను స్వీకరించారు. హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ జి. జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజా ఆర్జీలపై అధికారులు,ప్రజలు అందజేసిన దరఖాస్తులను శాఖలవారిగా పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. సి.ఎం. ప్రజావాణి,వాట్సాప్‌ద్వారా వృద్దులు చేసుకున్న దరఖాస్తులకు ఏక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని, పెండింగ్ ఆర్జీలను సమీక్షించి వాటిని వేగవంతంగా పరిశీలించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌజింగ్ శాఖకు సంబంధించిన 252 ,రెవెన్యూ శాఖకు సంబంధించిన 74,ఇతర శాఖలకు సంబంధించి,18 ఆర్జీలను స్వీకరించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. సి..పి.ఓ. డా. సురేందర్,హౌజింగ్ పి.డి. ఆశోక్ చక్రవర్తి,జిల్లా పరిశ్రమల జి.ఎం. పవన్‌కుమార్,ఆర్డీవోలు కె. రామకృష్ణ, పి. సాయిరాం,జిల్లా సంక్షేమ శాఖల అధికారులు జి. ఆశన్న,ప్రవీణ్‌కుమార్,ఇలియాస్ అహ్మద్, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు,తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణ గోపాల్ సేవా సమితి వారిచే అనాధ పిల్లలకు అల్పాహారం

### సమాజ హితం ప్రతి ఒక్కరి బాధ్యత

### సేవా సమితి అధ్యక్షులు కపిల్ కుమార్ అగర్వాల్




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃనిత్య సేవా కార్యక్రమాలలో భాగంగా కృష్ణ గోపాల్ సేవా సమితి వారి ఆధ్వర్యంలో సోమవారం అనాధ పిల్లలకు అల్పాహారం వితరణ కార్యక్రమం జరిగింది. సుమారు 250 మంది అనాధ పిల్లలకు అల్పాహారం అందజేసినట్లు కృష్ణ గోపాల్ సేవా సమితి అధ్యక్షులు కపిల్ కుమార్ అగర్వాల్ తెలిపారు. సేవా కార్యక్రమాలతో ఆత్మ సంతృప్తి ఉంటుందని, ప్రతి ఒక్కరు తమకు చేతనైనంతలో సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి ముందుకు రావాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు సిద్దార్ద్ పాల్చం, పాకా సతీష్ యాదవ్, సునీల్ దారాడే, సురేష్ దావాలే తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై సర్వీస్ రోడ్ల ఆక్రమణలను అరికట్టండి

## • ప్రమాద రహిత ప్రయాణానికి సహకరించండి • బిజెవైఎం మాజీ అధ్యక్షులు ఎర్ర ప్రేమ్




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ నుండి హయత్‌నగర్ వరకు జాతీయ రహదారి నిత్యం రద్దీగా ఉంటుందని, అలాంటి రహదారిపై సర్వీస్ రోడ్లపై చిరు వ్యాపారుల తోపుడు బండ్లు ఏర్పాటు చేయడం వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి. నిత్యం వేలాది వాహనాల రాకపోకలు సాగే ఈ జాతీయ రహదారిపై సర్వీస్ రోడ్ల ఆక్రమణను అరికట్టాలని, తద్వారా ప్రమాద రహిత ప్రయాణం సాగేలా తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని బిజెవైఎం హయత్‌నగర్ డివిజన్ మాజీ అధ్యక్షులు ఎర్ర ప్రేమ్ సంబంధిత అధికారులను కోరారు. ముఖ్యంగా ఆటోనగర్ నుండి భాగ్యలత వరకు దాదాపు రెండు కిలో మీటర్ల మేర పండ్ల బండ్లు ఏర్పాటు చేయడం వల్ల అనేక ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వీటి మూలంగా పలు మార్లు ప్రమాదాలు జరిగాయని ఆయన తెలిపారు. ప్రతి రోజు రద్దీగా ఉండే మార్గం కావడంతో వాహనాలు సజావుగా వెళ్లలేక ట్రాఫిక్ జామ్ లు ఏర్పడుతున్నాయని, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, కార్లు, పాదాచారులు ప్రమాదకర పరిస్థితలు ఎదుర్కోవలసి వస్తుందన్నారు. ప్రజల ప్రాణ బద్రత దృష్ట్యా సంబందిత ట్రాఫిక్ పోలీస్ అధికారులు – జిహెచ్‌ఎమ్‌సి అధికారులు తక్షన చర్యలు తీసుకొని సర్వీస్ రోడ్లను ఆక్రమణల నుండి విముక్తం చేయాలని ఈ సందర్భంగా ఎర్ర ప్రేమ్ విజ్ఞప్తి చేశారు.



# ప్రజల సహకారంతోనే స్వచ్ఛమైన కాలనీలు సాధ్యం.. ఉప కమిషనర్ చాముండేశ్వరి

## భాగ్యనగర్‌లో కట్టుదిట్టమైన పారిశుద్ధ్య తనిఖీలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : పారిశుధ్యం విషయంలో ఎలాంటి అలసత్వానికీ చోటు లేదు... నియమాలు పాటించని వారిపై కఠిన చర్యలు అనివార్యం" అని ఆల్విన్ కాలనీ సర్కిల్ ఉప కమిషనర్ చాముండేశ్వరి స్పష్టం చేశారు. అల్విన్ కాలనీ సర్కిల్--51 ఉప కమిషనర్ చాముండేశ్వరి పర్యవేక్షణలో పారిశుధ్య వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించారు. భాగ్యనగర్ బస్ స్టాప్ అటెండెన్స్ పాయింట్ వద్ద ఉదయం నిర్వహించిన తనిఖీలలో గ్రూప్--1 ఆఫీసర్ ట్రైనీ శ్రావణి పాల్గొన్నారు. ఉప కమిషనర్ చాముండేశ్వరి ఆదేశాల మేరకు భాగ్యనగర్ కాలనీ, హెచ్ఎంటీ హిల్స్, సాయి చరణ్ కాలనీలలో ఇంటింటికీ చెత్త సేకరణ విధానాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. డోర్ టు డోర్ కలెక్షన్ సమయపాలన, చెత్త వర్గీకరణ అమలు, సాట్ ఆటోల పనితీరు వంటి అంశాలపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రావణి, డీఈ ఎస్ డబ్ల్యూ ఎం , ఏఈ ఎస్ డబ్ల్యూ ఎం లతో కలిసి సాట్ ఆటోలకు చెత్త ఇవ్వని ఒక ఇంటిని గుర్తించారు. సంబంధిత ఇంటి యజమానులకు ఉప కమిషనర్ చాముండేశ్వరి కఠిన సూచనలు జారీ చేస్తూ, తడి--పొడి చెత్తను వేర్వేరుగా వర్గీకరించి ప్రతిరోజూ అందజేయాలని స్పష్టం చేశారు. పారిశుధ్యంపై రాజీ లేదని, చెత్త సేకరణలో నిర్లక్ష్యం ప్రదర్శించే వారిపై చర్యలు తప్పవని ఉప కమిషనర్ చాముండేశ్వరి హెచ్చరించారు. ప్రజల సహకారంతోనే స్వచ్ఛమైన కాలనీలు సాధ్యమని ఆమె పేర్కొన్నారు.

# అక్రమ నిర్మాణాల కూల్చివేతలు... సీజ్ చేయడం డ్రామాలేనా...?

▶▶ రెండుసార్లు కూల్చివేత... ఒకసారి సీజ్... అయినా యథావిధిగా అక్రమ నిర్మాణ పనులు ▶▶ ఫోటోల రికార్డుల కోసమే కూల్చివేతలా..?

▶▶ చట్టానికి సవాల్ విసురుతున్న ఓ అక్రమ నిర్మాణదారుడు ▶▶ అక్రమ నిర్మాణాలకు హైదర్ నగర్‌లో అడ్డే లేదు




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధి హైదర్‌నగర్ డివిజన్‌లో కోనసీమ హోటల్ ఎదురుగా కొనసాగుతున్న అక్రమ నిర్మాణం టౌన్ ప్లానింగ్ విభాగం అధికారుల పనితీరుపై తీవ్రమైన అనుమానాలు రేకెత్తిస్తోంది. ఇప్పటికే రెండుసార్లు కూల్చి చేసినప్పటికీ, ఒకసారి సీజ్ చేసినా... అక్రమ నిర్మాణదారుడు భవనాన్ని మళ్లీ నిర్మాణాన్ని కొనసాగిస్తుండడంతో ఆ డివిజన్లోని టౌన్ ప్లానింగ్ అధికారులు ఏ స్థాయిలో అవినీతికి పాల్పడుతున్నారు అర్థమవుతుంది. టౌన్ ప్లానింగ్ అధికారుల చేతగానితనమా...? లేక అందిన కాడికి దండుకొని ఆ పక్కకే తిరిగి చూడడం లేదా..? అని స్థానిక ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు అమాయకులేం కాదని... అక్రమ నిర్మాణదారుడి వద్ద అందినంత దండుకొని తమకేమి తెలియదన్నట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. చర్యలు కేవలం రికార్డుల కోసమేనా..? అవినీతి అధికారులు తమ అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి తూతూ మంత్రంగా కూల్చివేతలు చేసి వెళ్లిన కొన్ని రోజులకు నిశ్శబ్దంగా అక్రమ నిర్మాణాలను చేపడుతుండడంతో అధికారులకు చేతగానితనమా...? లేక అధికారులే అవినీతి గడ్డికి ఆశపడి కళ్ళు మూసుకున్నారా..? అనే అనుమానాలను స్థానికులు వ్యక్తం చేస్తున్నారు.

ఇది చట్టాన్ని ఎగతాళి చేయడమే కాకుండా, అధికారుల బలహీనతను బహిర్గతం చేస్తోందని స్థానికులు విమర్శిస్తున్నారు.

ఫిర్యాదులు ఫైళ్లకే పరిమితమా.. సంబంధిత అక్రమ నిర్మాణంపై పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ, శాశ్వత పరిష్కారం కనిపించలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణాన్ని కూల్చివేయడం, సీజ్ చేయడం వంటి చర్యలు తీసుకున్న తర్వాత కూడా పనులు కొనసాగుతుండటం అమలు వ్యవస్థలో లోకమా.. ? లేక కావాలనే నిర్లక్ష్యమా..? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

చట్టం అందరికీ ఒకటేనా?

రెండుసార్లు కూల్చివేత, ఒకసారి సీజ్ జరిగిన భవనం మళ్లీ ఎలా నిర్మాణ దశలోకి వెళ్తుంది? ఆదేశాలు అమల్లో ఉన్నాయా? లేక కాగితాలపైనే పరిమితమా? అనే ప్రశ్నలకు సమాధానం ఇవ్వాల్సిన బాధ్యత టౌన్ ప్లానింగ్ అధికారులపైనే ఉంది. తక్షణ కఠిన చర్యలేదంటే విశ్వసనీయతకు ముప్పు అక్రమ నిర్మాణాన్ని పూర్తిస్థాయిలో నిలిపివేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోకపోతే ప్రజల్లో అధికార వ్యవస్థపై నమ్మకం దెబ్బతింటుందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. కూల్చివేతలు నిజమా? లేక నాటకమా?" అన్న ప్రశ్నకు అధికారులే సమాధానం చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది.

**IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL SENIOR CIVIL JUDGE, R.R.DIST,AT L.B.NAGAR**

I.A.N0.765 OF 2025
IN
0.S.N0.395 OF 2024

BETWEEN:
Bonadali Ashok S/o. Balaji Singh, Aged about 52 years, occ: Business R/o.Plot No. 145, Padmavathi Bank Colony, Sahebnagar, Vanasthalipuram, R.R.District.
... Petitioner/Plaintiff

AND

1.G.S. LAXMI D/o.G.S. Murthy, R/o. H.No. 16-9-817/33/1, Sarojini Nagar Colony, Old Malakpet, Hyderabad-36. 2. Pothagouni Krishna S/o. Mallaiah, R/o.Plot No.46, Koheda Village, Abdullapurment Mandal, R.R.District-501 510. 3. Singireddy Madhukar Reddy S/o. Mohan Reddy,R/o.Flat No.G-02, E Block, Madhavaram Serenity, Opposite Shubham Palace, Karmanghat, Saroornagar, Ranga Reddy District-35. 4. Buyyekar Ravi S/o. B. Sathramji, R/o. H.No.13-3-735/A,Laxminarsimha Nagar, Jiaguda, Hyderabad-500 006. 5. Narayanam Vijay Kumar S/o. N. Bhaskar Sharma R/o.H.No.11-20-42/G8, Huda Complex, Kothapet, Saroornagar. Ranga Redddy District-35. ...Respondents/Defendants
6. T.J.M. GOUD, S/o. T. MUTHYAMAIAH, aged about 47 Years, Occupation: Business, R/o. H.No.11-5-281, Road No.3, Venkateshwara Colony, Saroomagar, Ranga Reddy District-500 035. 7. MAHAVEER CO-OPERATIVE URBAN BANK LTD., having Its Head office at # 7-1-59/7, Opp Indian Bank, Beside Plastic World, Ameerpet, Hyderabad, 8. BANK OF INDIA, having its head office at Mumbai and Branch Designated Banjara Hills C&P Branch, RESHAM BAGH,ROAD NO.4 Banjara Hills, Hyderabad 5000034
.. Respondents/Proposed Defendants.no. 6 to 8

The Petitioner/plaintiff filed the above 0.S FOR SPECIFIC PERFORMANCE and filed above application i.e., IA.N0.765/2025 under order 1 rule 10(2) and Rule 28 of civil rules of practice r/w 151 of C.P.0 .to implead you as Respondent/proposed defendant. no.6. The honourable court ordered notice against you i.e., Respondent /proposed defendant.no.6 to appear before the above court on 16-03-2026 at 10:30 AM either in person or through an Advocate, otherwise the matter will be decided according to law in your absence.

// By Order of the Court//
**G. RAVI KUMAR** Advocate, #C-696, Surya Nilayam, Near E-seva NGO's Colony, Vanasthalipuram, Hyd-500070.

# కాంగ్రెస్ మాదిగలకు రాజ్యసభ స్థానాన్ని కేటాయించాలి

▶▶ లోక్ సభ స్థానాల్లో కాంగ్రెస్ మాదిగలకు ఒక టికెట్ కూడా ఇవ్వకుండా అన్యాయం చేసింది ▶▶ అధిష్టానాన్ని ఒప్పించి మాదిగలకు రాజ్యసభ వచ్చేలా చూడాల్సిన బాధ్యత రేవంత్ రెడ్డిదే ▶▶ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు డా. గోవిందు నరేష్ మాదిగ

సీతాఫలమండి, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగ సామాజిక వర్గానికి ప్రస్తుతం భర్తీ కాబోతున్న రాజ్యసభ స్థానాల్లో కాంగ్రెస్ మాదిగలకు ఒక స్థానం ఇవ్వాలని, గత లోక్ సభ ఎన్నికల్లో ఒక్క టికెట్ కూడా ఇవ్వకుండా మాదిగలకు చేసిన అన్యాయాన్ని ఇప్పటికైనా సరిదిద్దుకోవాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు డా. గోవిందు నరేష్ మాదిగ, ఎంఎస్పి రాష్ట్ర కో ఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి మాదిగలు డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రం నుండి మాదిగలకు పార్లమెంట్‌లో రాజకీయ ప్రాతినిధ్యం లేకుండా కుట్రలు చేస్తుందని అన్నారు. ఇప్పటికైనా రాజ్యసభలో ప్రాతినిధ్యం కలిగి ఉన్న రెడ్డి, బీసీ సామాజిక వర్గానికి ఇచ్చే బదులు అసలే రాజకీయ ప్రాతినిధ్యం లేని మాదిగలకు ఇవ్వడం ద్వారా కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం పాటించాలని డిమాండ్ చేశారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి నేతృత్వంలో మాదిగలకు ఏకకాలంలో రాజ్యసభలోను, లోక్ సభలోను ప్రాతినిధ్యం ఉందని అన్నారు. లోక్ సభలో మంద జగన్నాథం, సిరిసిల్ల రాజయ్య మరియు రాజ్యసభలో నంది ఎల్లయ్య, మాదిగ సామాజిక వర్గం నుండి ఉన్నారు. అలాగే చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఏకకాలంలో టీడీపీలో తెలంగాణ నుండి ఇద్దరు మాదిగలు లోక్ సభలో ఉన్నారు. అందులో ఒకరు మంద జగన్నాథం మరొకరు సుగుణకుమారి. అదే సమయంలో టిడిపి నుండి మరొకరు రాజ్యసభలో మాదిగ సామాజిక వర్గం నుండి ఆకారపు సుదర్శన్ ఉన్నారు. కానీ రేవంత్ రెడ్డి కాలంలో మాదిగలు లోక్ సభలో, రాజ్యసభలోనూ ఒక్కరు కూడా లేకుండా పోయారని అన్నారు. మొన్న 5 శాసనమండలి స్థానాలు భర్తీ అయితే అందులో



ఒకటి కూడా మాదిగలకు ఇవ్వలేదు అని అన్నారు. రాజ్యసభలో రెడ్డిలకు ప్రాతినిధ్యం ఉన్న తర్వాత కూడా మళ్లీ రెడ్డి సామాజిక వర్గానికి ఇవ్వాలని చూడడం రెడ్ల పాలన నియంతృత్వానికి పరాకాష్టగా మారుతుందని అన్నారు. రాజ్యసభ స్థానాల్లో మాదిగలకు న్యాయం జరిగే వరకు మంద కృష్ణ మాదిగ పిలుపుమేరకు అవసరమనుకుంటే ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసన ఆందోళనలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎం.ఎస్.పి. హైదరాబాద్ జిల్లా అధికార ప్రతినిధి డప్పు మల్లికార్జున్ మాదిగ ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా ఎమ్మెస్పీ అధ్యక్షులు టివి నరసింహా మాదిగ, ఆర్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామరావు శ్రీనివాస్ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షుడు ఇటిక శ్రీ కిషన్ మాదిగ, ఎంఎంఎస్ నాయకురాలు అంబిక మాదిగ, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా నాయకులు నరవ దాసు మాదిగ, దశ శివ ప్రసాద్ మాదిగ, డప్పు మహేష్ మాదిగ, ఐతపక్క హరి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, CUM JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, RANGA REDDY DISTRICT: AT L.B. NAGAR**

O.S.No. 103 of 2026

Between:
P. Vijaya Laxmi and others
...Plaintiff

And

Thasildhar(MRO) Saroor Nagar
... Defendants

To
All concerned.

PUBLIC NOTICE

The general public are hereby informed that the plaintiffs has filed the above suit for declaration to declare the plaintiffs as the only surviving legal heir of their father Poralla Laxmi Narayana who died on 23.03.2000 and the suit is posted to 09.03.2026 calling for objections, if any.

Any person having any interest or objection may approach the Hon'ble Court on 09.03.2026 at 10.30 AM either in person or through an advocate, failing which matter will be decided as per law.

(By the order of the Court)
Sd/- **D. BHASKAR,**
Advocate,
Off: 17-1-382/ P/5 Plot No. 52
Second floor Govt Press Colony
Champapet, Hyderabad-79
Cell: 9177452458

**IN THE COURT OF THE HON'BLE PRINCIPLE SENIOR CIVIL JUDGE. AT: KUSHAIGUDA (M.M. DIST)**

O.S.NO: 45 OF 2026.

Between:
1. Tiwari Narmada Kumari alias Timari Narmada Kumari, W/o. Tiwari Praveen Prasad, age: 55 yrs, Occ: House-wife
2. Tiwari Kaushik alias Timari Kaushik, S/o. Tiwari Praveen Prasad, age: 30 yrs, Occ: Business, Both are R/o. H.No: 13-121, P&T Colony, Opp SBH Line, Dilsukhnagar, Hyderabad Telangana. ... Plaintiff's

AND

1.The Tahasildhar Medipally Mandal, Medchal-Malkajgiri District.
2. All Concerns ... Defendants.

To,
ALL CONCERNED

Whereas the above-named Plaintiffs has instituted the above suit O.S.No: 45 of 2026 for declaration to declare them as the legal heirs of deceased Sri. Tiwari Praveen Prasad, S/o. Tiwari Mohan Prasad, in respect of the below mention Schedule Property. The said suit has been posted to 24.03.2026 before the above mention court on the above said date at 10:30 A.M, either in person or through pleader, other wise the matter will be decided as Ex-Parte.

Schedule of Property:
All that Plot No: 33, in survey no. 78, admeasuring 167 Sq. Yards, or 139.61 Sq. Mtrs, Situated at Chengicherla Village, Boduppal Muncipal Corporation, Medipally Mandal, Medchal-Malkajgiri district, under S.R.O.Narapally, and bounded by: North: Plot No. 32, South: Plot No. 34, East: 25' Wide Road, West: Plot No.29 & 30. Take notice that in default of your appearance the suit will be heard and determined your absence.

(BY ORDER OF THE COURT)
Sd/- M/s. **BORAMPETA VAMSHI KRISHNA BAZAR KIRAN KUMAR GOUD**
Advocates
Office: H.No: 2-107, Subhash Nagar Colony, Near Bangaru Maisamma Temple, Boduppal, Medipally (M), M.M. Dist
Cont: 9959143111.

# బీఆర్ఎస్ నేత గద్వాల వంశీ ఆధ్వర్యంలో మౌలాలిలో ముస్లింలకు ఇఫ్తార్ విందు

- 'ఇఫ్తార్' మత సామరస్యానికి ప్రతీక : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి
- ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్, నందికంటి శ్రీధర్
- ఇఫ్తార్ విందుకు భారీ సంఖ్యలో హాజరైన ముస్లింలు




మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లింల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. రంజాన్ మాసం పురస్కరిం చుకుని ఆదివారం రాత్రి మౌలాలికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గద్వాల వంశీ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఉపవాస ధీక్షబూనిన ముస్లింలకు మౌలాలిలోని క్లాసిక్ ఫంక్షన్ హాల్ లో పెద్ద ఎత్తున 'ఇఫ్తార్ విందు'నిచ్చారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా, గౌరవ అతిథులు గా మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్, రాష్ట్ర ఎంబీసీ కార్పోరేషన్ మాజీ ఛైర్మన్ నందికంటి శ్రీధర్, బీఆర్ఎస్ సీనియర్ నేత నందికంటి శ్రీధర్ తో పాటుగా మల్కాజిగిరి నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు హజరై, సామూహిక ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు పండ్లు తినిపించి, ఉపవాస దీక్ష విడిపించారు. అలాగే మజీద్-ఈ-మొహమ్మదీయ మసీదు లో ముస్లిం పెద్దలు రియాజ్, గౌసుద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమాలకు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఉప్పల్ శాసనసభ్యులు లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్, నందికంటి శ్రీధర్ తో కలిసి హజరైనారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు నిర్వహిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేయడం ఆధ్యాత్మికతకు నిదర్శనమని కొనియాడారు. రంజాన్ పర్వదినం సౌభ్రాతృత్వం, పరస్పర గౌరవం,







సందర్భంగా అసుర్ ఖానా (పీర్ల కొట్టం) లబ్ధిదారులకు మొదటిసారిగా పారితోషికం అందేలా కృషి చేశానని తెలిపారు. సమాజం లో అన్ని వర్గాల అభివృద్ధే తన ధ్యేయమని ఎమ్మెల్యే.స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాలలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మోనార్ భాగ్యానంద్ రావు, ఉస్మాన్, అమీనుద్దీన్,




సహనానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ముస్లింల సంక్షేమానికి బీఆర్ఎస్ ఎల్లప్పు డూ కట్టుబడి ఉంటుందన్నారు. రంజాన్ మాసంలో దుకాణాలు ఎక్కువ సమయం తెరిచి ఉండేలా చర్యలు తీసుకున్నామని, ముస్లింలకు అందే రంజాన్ తోఫా, ఇఫ్తార్ విందులకు నజరానా, మొహరం పండుగ హబీబుద్దీన్, ఇబ్రహ్మీం, మా రెడ్డి రాజశేఖర్ రెడ్డి, మైనారిటీ నేతలు ఎంఏ ఖుద్దూస్, రయూసుద్దీన్, గౌలికర్ శైలేంధర్, దినేష్, నవాబ్, బాలస్వామి, రాందాసు రాజు,మధన్ మూర్తి, మారుతీ ప్రసాద్, ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రవి యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు






కొండాపూర్,మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ లతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఇప్పుడు ప్రజల సమస్యలను విస్మరించిందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మారబోయిన రవి యాదవ్ విమర్శించారు. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని ఆదర్శ నగర్ కు చెందిన వడ్డే శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు సోమవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మారబోయిన రవియాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రవి యాదవ్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానం పలికారు. అనంతరం రవి యాదవ్ మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ లతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఇప్పుడు ప్రజల సమస్యలను విస్మరించిందని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రైతు భరోసా, షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి వంటి పథకాల ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరిగిందని గుర్తుచేశారు. కేసీఆర్ పాలనపై ప్రజలకు విశ్వాసం ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం పై విసుగు చెంది మళ్లీ బీఆర్ఎస్ వైపు మొగ్గుచూపుతున్నారని అన్నారు. అదేవిధంగా శేరిలింగంపల్లి ప్రజలు బీఆర్ఎస్ పార్టీపై నమ్మకంతో గెలిపించిన ఎమ్మెల్యే పార్టీ మారి కాంగ్రెస్‌లో చేరడం ప్రజల విశ్వాసానికి ద్రోహమని విమర్శించారు. ప్రజలు భవిష్యత్తులో తగిన సమాధానం ఇస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కె.ఎన్. రాములు, మల్లేష్ ముదిరాజ్, గడ్డం శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్, నవీన్ గౌడ్, గంగాధర్, కొండకల్ శ్రీనివాస్, సుమన్, శంకర్, రాజు గౌడ్, సాయి నందన్ ముదిరాజ్, రాంబాబు, రఫీక్, సత్యనారాయణ గౌడ్, రాజు చారి, నర్సింహా గౌడ్, శ్రీకాంత్ యాదవ్, వెంకట్ యాదవ్, ప్రసాద్, శివాజీ, కృష్ణ, బుయ్య సతీష్ గౌడ్, సద్దాం, మిజ్బుద్దీన్, దివ్య, నిరూప, అనిత, నాగమణి, సోఫియా తదితరులు పాల్గొన్నారు.

# ఒత్తిడిని అధిగమించండి - ఉత్తమ ఫలితాలు సొంతం చేసుకోండి

### విద్యార్థులకు సూచించిన హనుమాన్ టెంపుల్ మాజీ చైర్మన్ నల్ల రఘుమా రెడ్డీ



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ ::కర్మాన్ఘాట్ పరిధిలో జడ్పి హెచ్ ఎస్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు తమ వంతు సహాయంగా పరీక్ష ప్యాడ్లు హనుమాన్ టెంపుల్ మాజీ చైర్మన్ రఘు మా రెడ్డి విద్యార్థులకు అందజేశారు. విద్యార్థులు ఎటువంటి ఆందోళన చెందకుండా చక్కటి ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసి ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలని విద్యార్థులకు సూచన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాధవ నగర్ కాలనీ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్, నిష్కాంత్ రెడ్డి, గౌతంరెడ్డి బత్తుల శ్రీనివాస్ రెడ్డి, కిరణ్ కుమార్ గుప్తా, తిరుమలేష్ కురుమ,తిరుమల జడ్పిహెచ్ఎస్ ప్రధాన ఉపాధ్యాయురాలు పద్మ కృపాకర్ రెడ్డి, బాలకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలి

### మియాపూర్ డీసీ డి.శశిరేఖ




హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని మియాపూర్ సర్కిల్ డీసీ డి.శశిరేఖ అన్నారు. మియాపూర్ సర్కిల్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ డి. శశి రేఖ పాల్గొన్నారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ విభాగం, ఎఎంసీ విజయ్ కుమార్, టీపీఎస్ రమేష్, డీఈ (ఎస్‌డబ్ల్యూఎం) వశిధర్, ఏఎంఓహెచ్ శ్రీకాంత్ రెడ్డి, ఎస్ఎస్ శ్రీనివాస్, ఎఫ్ఎస్ఓ శ్రుతి గౌడ్, ఇంజనీరింగ్ విభాగం ప్రశాంత్, ఎంటమాలజీ విభాగం బాలగౌడ్, వెటర్నరీ విభాగం గీత, యూబీ డీ విభాగం సతీష్ బాబు, యూసీడీ విభాగం వీణ, ఎలక్ట్రికల్ విభాగం శివ శంకర్ రెడ్డిలతో కలిసి ప్రజల అర్జీలను డీసీ స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులు ఇంజనీరింగ్ విభాగం నుండి 04,టౌన్ ప్లానింగ్ విభాగం నుండి 13 ఫిర్యాదులు అందాయి.

# చివరి దశలో నిస్వార్థ జీవితం గడపాలి




రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 2 : మనుషులు జీవిత తోలి దశలో తమ కోసం జీవించినప్పటికీ చివరి దశలో మాత్రం స్వార్థం లేని జీవితం గడపాలని ప్రఖ్యాత గాయని పి. సుశీల అన్నారు. మైహోమ్ అవతార్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో సుశీలకు ఆత్మీయ సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుశీల మాట్లాడుతూ.. తనకు నిత్య సత్కారం చేసే వారు ఉన్నా 90 ఏళ్ళు పై బడిన తాను అంత శ్రమ పడలేనేనీ కానీ అభిమానుల్ని కాదనలేని పరిస్థితి అన్నారు. నిర్వహకుడు రాధా కృష్ణను అభినందించారు. అసోసియేషన్ సాంస్కృతిక శాఖ అధ్యక్షుడు రాధా కృష్ణ మాట్లాడుతూ. ఎంతో కాలంగా సుశీలకి సన్మానం చేయాలన్న తన కోరిక నెరవేరిందన్నారు. సభకు ముందు గాయని, గాయకులు విఏ లక్ష్మి శకుంతల, ఎన్ శ్యామ క్రిష్ణ, రిషికేష్ ఆలపించిన సినీ గీతాలు అలరించాయి.

# రిటైర్డ్ ఉద్యోగుల డిమాండ్ల సాధనకు బీజేపీ నిరాహార దీక్ష!




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు ఎన్.రాంచందర్‌రావు అధ్యక్షతన రిటైర్డ్ ఉద్యోగులకు న్యాయం చేయాలంటూ నిరాహారదీక్ష నిర్వహించారు. విశ్రాంత ఉద్యోగులు, ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని రాంచందర్‌రావు కోరారు. రిటైర్డ్ ఉద్యోగుల హక్కుల పరిరక్షణ కోసం దీక్ష నిర్వహించామన్నారు. బకాయిల చెల్లింపులో జాప్యం వల్ల రిటైర్డ్ ఉద్యోగులు ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు. ఉద్యోగ విరమణ తరువాత ప్రశాంతంగా ఉండాల్సిన ఉద్యోగుల జీవితాలు అశాంతికి గురవుతున్నాయని అన్నారు. ముఖ్యంగా వైద్యసౌకర్యాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రాంచందర్‌రావు పేర్కొన్నారు. తెలంగాణ వచ్చిన రాహుల్ వచ్చేందుకు నైతిక అర్హత కోల్పోయారని, మేనిఫెస్టోలో పెట్టిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఈటెల రాజేందర్,ఎమ్మెల్యే వెంకటరమ ణారెడ్డి ,మహేశ్వర్‌రెడ్డి,ఎమ్మెల్సీ అంజిరెడ్డి,ఎమ్మెల్సీ కొమరయ్య, రాకేశ్‌రెడ్డి,సూర్యనారాయణ,తాడూరి శ్రీనివాస్, బండారు విజయలక్ష్మి, కవాడిగూడ కార్పొరేటర్ రచన,వకుళాభరణం కృష్ణమోహన్‌రావు తదితర బీజేపీ నేతలు రిటైర్డ్ ఉద్యోగులకు సంఘీభావం తెలిపారు.

# పారిశుద్ధ్య ఉల్లంఘనులపై డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి ఉక్కుపాదం



అల్వాల్ కాలనీ మేజర్ న్యూస్ : పారిశుద్ధ్యంపై రాజీ పడే ప్రసక్తే లేదని జీహెచ్ఎంసీ అల్విన్ కాలనీ సర్కిల్--51 ఉప కమిషనర్ చాముండేశ్వరి స్పష్టం చేశారు. కేవలం కార్యాలయాలకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ నిబంధనలు అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం స్థానికంగా సంచలనం సృష్టిస్తోంది. సోమవారం ఎల్లమ్మబండలోని ఎస్‌సీటీపీ కేంద్రాన్ని ఆమె స్వయంగా సందర్శించారు. అక్కడ జరుగుతున్న చెత్త శుద్ధి ప్రక్రియను, నిర్వహణ తీరును క్షుణ్ణంగా పరిశీలించిన ఆమె, అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం రాజీవ్ నగర్, మహాత్మా గాంధీ నగర్ కాలనీలలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఇంటింటికీ తిరుగుతూ డోర్ టు డోర్ చెత్త సేకరణ తీరును ఆమె పరిశీలించారు. సాట్ ఆటోలకు చెత్తను అప్పగించని గృహ యజమానులపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలు పాటించని ఇళ్ల గోడలపై అధికారుల చేత 'ఎర్ర నోటీసులు' అతికించి, తక్షణమే తడి-పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందజేయాలని హెచ్చరించారు. వాణిజ్య సముదాయాల విషయంలోనూ డిప్యూటీ కమిషనర్ కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఎల్లమ్మబండలో డస్ట్‌బిన్ ఏర్పాటు చేయని ఒక వ్యాపార సంస్థకు అక్కడికక్కడే జరిమానా విధించారు. ప్రతి దుకాణం తప్పనిసరిగా పారిశుద్ధ్య నిబంధనలు పాటించాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.
ఈ పర్యటనలో ట్రైనీ మున్సిపల్ కమిషనర్ (గ్రూప్-1), ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ డబ్ల్యూ ఎం , ఏఈలతో కలిసి ప్రగతి నగర్ అంబీర్ చెరువు పరిసర పార్కులను ఆమె పరిశీలించారు. చెరువుల వద్ద చెత్త వేయకుండా నిరంతరం నిఘా ఉంచాలని పరిసరాలను స్వచ్ఛంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు.

## రసాయన శాస్త్రంలో నక్కా శ్రీనివాస్‌కు పీహెచ్‌డీ



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాద్ లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి నక్కా శ్రీనివాస్ డాక్టరేట్ (పీహెచ్.డీ.) పట్టాకు అర్హత సాధించారు. ఎక్యూబిడి, గ్రీన్ కెమిస్ట్రీ సూత్రాలను ఉపయోగించి ఫార్మాస్యూటికల్స్‌లో ఎన్ డిఎస్ఆర్ఐల అభివృద్ధికి ఎల్సీ ఎమ్ ఎస్ పద్ధతుల కోసం వ్యూహాత్మక విధానాలు' అనే అంశంపై ఆయన సిద్ధాంత వ్యాసాన్ని విజయవంతంగా సమర్పించారు.
ఈ పరిశోధనకు గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డా. ఎం.ఎస్. సురేంద్ర బాబు మార్గదర్శనం వహించారు. ఆధునిక ఔషధ తయారీలో కీలకమైన నైట్రోసమైన్ ఔషధ మలినాలు గుర్తింపు, నియంత్రణపై ఈ పరిశోధన దృష్టి సారించింది.
డాక్టర్ శ్రీనివాస్ పీహెచ్.డీ. సాధనపై గీతం విశ్వవిద్యాలయం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన విద్యా కల్పన ఏకాంత్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు మెరు గు పడితేనే విద్యార్థులకు మంచి విద్యా వాతావరణం కలుగు తుందని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు, కార్పొరేటర్ అభ్యర్థి విద్యా కల్పన ఏకాంత్ గౌడ్ పేర్కొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని వెంకటేశ్వర నగర్‌లో ఉన్న జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలను రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు, కార్పొరేటర్ అభ్యర్థి విద్యా కల్పన ఏకాంత్ గౌడ్ సోమవారం సందర్శించారు.
ఈ సందర్భంగా ఆమె పాఠశాలలోని తరగతి గదులు, తాగునీటి సదుపాయాలు, పారిశుధ్య వ్యవస్థను క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యంగా విద్యార్థులకు ప్రభుత్వం తరఫున అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా తనిఖీ చేసి ఆహార నాణ్యతపై వివరాలు తెలుసుకున్నారు.
విద్యార్థులతో మాట్లాడి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్న ఆమె, భోజనం నాణ్యంగా ఉండేలా పాఠశాల సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యానికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పరిశుభ్రత, నిర్వహణలో లోపాలు లేకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.

## ఇంజనీరింగ్ కళాశాలల మధ్య కుదిరిన ఎంఓయు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్), డీమ్డ్ టు బీ యూనివర్సిటీ , హైదరాబాద్‌లోని స్టాన్లీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్ (ఆటోనమస్) మధ్య అవగాహన ఒప్పందం (ఎం ఓ యు) సోమవారం కుదిరింది. దీని ద్వారా రెండు విద్యాసంస్థలు అకాడెమిక్ మెరుగుదల, సంయుక్త పరిశోధన కార్యక్రమాలు, ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లు, పరిశోధన ఒ ఆవిష్కరణ కార్యకలాపాలు, పారిశ్రామికోత్పత్తి (ఎంట్రప్రెన్యూర్‌షిప్) అభివృద్ధి మరియు దీర్ఘకాలిక అకాడెమిక్ సహకారాన్ని బలోపేతం చేయాలని నిర్ణయించుకున్నాయి. ఈ ఒప్పందం మూడేళ్ల కాల పరిమితి వరకు ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ కె. కృష్ణారావు , డైరెక్టర్ టి. రాకేష్ రెడ్డి , ప్రిన్సిపల్డా. బి. ఎల్. రాజు, డీన్ డా. ఏ. వినయ బాబు, డైరెక్టర్ . వై.వి.ఎస్.ఎస్. ప్రగతి , డైరెక్టర్ డా. జి. కార్తిక్ , అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎ. రమేష్ , బి.వి. కృష్ణారావు ,డీన్ (ఆర్ ఒ డి) మదనపల్లి విశ్వవిద్యాలయం డాక్టర్ రవీంద్రనాథ్ సి చెరుకూరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పులి మురళి జన్మదిన వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం భారత రాష్ట్ర సమితి పార్టీ సీనియర్ నాయకుడు, ప్రముఖ నిర్మాణ వ్యాపారవేత్త పులి మురళి జన్మదిన వేడుకలు పార్టీ నాయకులు, కార్యకర్తలు మధ్యన ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కూకట్ పల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సమన్వయకర్త సతీష్ అరోరా కేక్ కట్ చేసి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు అందజేశారు. ప్రజాసేవలో, పార్టీ అభివృద్ధిలో పులి మురళి చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ వేడుకల్లో పాలడుగు నాగేశ్వరరావు, మండవ రాధేశ్యామ్, అనిల్ నీంకర్, వట్టి ఉపేందర్ రెడ్డి, పి. శ్రీనివాసరాజు, బైరోని లక్ష్మణ్, కూకట్ పల్లి నియోజకవర్గం భారత రాష్ట్ర సమితి యువజన అధ్యక్షుడు జన్ను సాయి శ్రీనివాస్, మోజెస్, నాని తదితరులు పాల్గొన్నారు.

## గడ్డిఅన్నారం ముంపు సమస్యకు అండగా ఉంటా : దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



ఎల్బీనగర్, మేజర్ న్యూస్ ప్రతినిధి: గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని పలు కాలనీల ప్రజలు ఎల్.బి.నగర్ నుంచి సరూర్ నగర్ చెరువుకు నిర్మిస్తున్న స్టార్మ్ వాటర్ లైన్, అవుట్‌లెట్ పనుల వల్ల భవిష్యత్తు లో ముంపు ముప్పు ఉందని ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ని కలిసి ఆందోళన వ్యక్తం చేశారు. స్పందించిన ఎమ్మెల్యే గడ్డిఅన్నారం ప్రాంతానికి ముంపు రాకుండా తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. సరూర్ నగర్ ప్రియదర్శిని పార్కు వద్ద జరుగుతున్న పనులను పరిశీలించారు. ప్రజల సమస్యలను పరిగణ నలోకి తీసుకోకుండా తాత్కాలిక నిర్ణయాలు సరికాదని పేర్కొన్నారు. స్టార్మ్ వాటర్ లైన్‌ను ఎస్టీపీలో కలిపేలా అధికారులతో మాట్లాడి మార్పులు చేయిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్, రమణా రెడ్డి, సుధీర్ గౌడ్, యాదా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కమిషనర్ హనుమంతరావుకు అర్చక జేఏసీ అభినందనలు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ధర్మ వాణి కార్యక్రమం ద్వారా దేవాదాయ, ధర్మాదాయ శాఖలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న కమిషనర్ హనుమంతరావుకు అర్చక జేఏసీ నేతలు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. సోమవారం వారి కార్యాలయంలో జేఏసీ నేతలు మాట్లాడుతూ.. అర్చకులు , ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ధర్మ వాణి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. సోమవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు అనేకమంది కమిషనర్ కార్యాలయం సందర్శించి తమ సమస్యలను నేరుగా తెలిపి పరిష్కరించుకోవడం గొప్ప పరిణామం అన్నారు. ఈ కార్యక్రమం ఎంతోమంది అర్చకుల కళ్ళలో ఆనందాన్ని నింపుతుందని గుర్తు చేశారు. ఎన్నో ఏళ్లుగా పరిష్కారంగానీ సమస్యలు ఈ వేదికగా పరిష్కారం అవుతుండడంతో అర్చకులు ఆనందిస్తున్నట్లుగా వారు అన్నారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు కమిషనర్ కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అర్చక ఉద్యోగం జేఏసీ కన్వీనర్ పరాశరం రవీంద్రాచార్యులు, వర్కింగ్ ప్రెసిడెంట్ అగ్నిహోత్ర చంద్ర శేఖర శర్మ, ఉద్యోగ సంఘం అధ్యక్షులు కాందూరి కృష్ణమాచార్యులు, చింతపట్ల బద్రీనాథ్ చార్యులు, గంగు ఉపేంద్ర శర్మ, శ్యామ్ సుబ్రహ్మణ్యం, తులసి వెంకట రమణాచార్యులు, అంబా ప్రసాద్, సంతోష్ కుమార్ ఆచార్యులు, శ్రీకాంత్ , రవి బండారి, జగపతి, సురేష్ , శేఖర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## 5న మాదాపూర్‌లో సోలో ఆర్ట్ ఎగ్జిబిషన్ ప్రారంభం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఈనెల 5 నుంచి 9 వరకు మాదాపూర్, రోడ్ నెంబర్ వన్, స్టేట్ గ్యాలరీ ఆఫ్ ఆర్ట్ నందు సోలో ఆర్ట్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్లు ఆర్టిస్టులు శ్రీనివాస్ లోగిశెట్టి, నరేంద్రనాథ్ లోగిశెట్టి లు వెల్లడించారు. సోమవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో వారు మీడియాతో మాట్లాడారు. ఆర్టిస్టులుగా మారి 50 ఏళ్లు అయిన సందర్భంగా తాము చిత్రించిన చిత్రాలతో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో పెయింటింగ్స్, గ్రాఫిక్స్ , డ్రాయింగ్స్ ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి కలవారు నచ్చిన చిత్రాలను కొనుగోలు చేయవచ్చని చెప్పారు. కార్యక్రమాన్ని రిటైర్డ్ ఐఏఎస్, డాక్టర్ కె.వి.రమణాచారి ప్రారంభిస్తున్నట్లుగా చెప్పారు. అందరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

# పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది

## లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను అందజేసిన పీఏసీ చైర్మన్ గాంధీ





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పేర్కొన్నారు. సోమవారం శేరిలింగంపల్లి మండల పరిధిలోని కొండాపూర్,గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, మాదాపూర్, మియాపూర్, హఫీజ్ పేట్, చందానగర్ ,భారతి నగర్ డివిజన్లకు సంబంధించిన కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ పథకం ద్వారా మంజూరైన 250 మంది లబ్ధిదారులకు 2,50,29,000/- రెండు కోట్ల యాభై లక్షల ఇరవై తొమ్మిది వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తాజా మాజీ కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, నార్నె శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డిలతో కలిసి చెక్కుల పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడు తూ పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. నిరుపేదల ఆడ బిడ్డల పెళ్లికి దేశంలో ఎక్కడా లేని విధంగా కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ పథకం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు,మహిళా సోదరీమణులు లబ్ధిదారులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి ఎన్నికల తేదీని వెంటనే ప్రకటించాలి : కమిటీ సభ్యుల డిమాండ్



అంబర్‌పేట, మేజర్ న్యూస్ : అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి ప్రస్తుత కమిటీ పదవీ కాలం ముగుస్తున్న తరుణంలో, తదుపరి ఎన్నికల నిర్వహణకు తక్షణమే చర్యలు తీసుకోవాలని సమితి సభ్యులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం సేవా సమితి అధ్యక్షులు వై. శంకర్ గౌడ్ , చైర్మన్ పి. జ్ఞానేశ్వర్ గౌడ్, వైస్ చైర్మన్ గడ్డం లక్ష్మణ్ గౌడ్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుత కమిటీ 3 సంవత్సరాల పదవీ కాలం ఈ నెల 26తేదీ పూర్తి కానుందని, నిబంధనల ప్రకారం కమిటీ గడువు ముగియడానికి ముందే ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించాల్సి ఉంటుందన్నారు . ప్రస్తుతం కేవలం 24 రోజులు మాత్రమే సమయం మిగిలి ఉందని సభ్యులు గుర్తు చేశారు. పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించడానికి వీలుగా, ఎన్నికల తేదీని వెంటనే ప్రకటించి తదుపరి చర్యలు తీసుకోవాలని వారు కోరారు. వినతి పత్రాన్ని సమర్పించిన వారిలో గత ఎన్నికల్లో పోటీ చేసిన సభ్యులు చింతల శ్రీనివాస్ ముదిరాజ్, మోరా శ్రీరాములు ముదిరాజ్, బి. మన్ మోహన్ గౌడ్, ఎన్. కృష్ణా రెడ్డి, కెంచె చంద్రశేఖర్, పంజాల చంద్రశేఖర్ గౌడ్, తోలుపునూరి కృష్ణ గౌడ్, చెంగల్ సుధాకర్ ఎద్ల శ్రీధర్ రెడ్డి, ఆర్. కపిల్ దేవ్, ఎస్. సంజీవాచారి, అచ్చిని రమేష్, కూన అశోక్ కుమార్, వి. మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నల్లగండ్ల కూరగాయల మార్కెట్‌పై జీహెచ్‌ఎంసీకి శేరిలింగంపల్లి బీజేపీ నాయకులు వినతిపత్రం

చందానగర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి పరిధిలోని నల్లగండ్ల కూరగాయల మార్కెట్ సమస్యల పై శేరిలింగంపల్లి సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శిరీష కు బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు పీఏసీ సభ్యులు పొరెడ్డి బుచ్చిరెడ్డి, బీజేపీ శేరిలింగంపల్లి డివిజన్ నాయకులు ఎల్లేష్, మాట్లాడుతూ, నల్లగండ్ల మార్కెట్ నిర్మాణానికి సుమారు రూ.4 కోట్ల ప్రజాధనం ఖర్చు చేస్తున్నప్పటికీ, ఇప్పటికే మార్కెట్‌లో 20 నుండి 30 వరకు దుకాణాలు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఖాళీగా ఉన్న షాపులను స్థానిక వ్యాపారులకు కేటాయించకుండా నిర్లక్ష్యంగా వదిలిపెట్టడం వల్ల ప్రజాధనం వృథా అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఖాళీగా ఉన్న దుకాణాలను వినియోగంలోకి తీసుకురాకుండా, మళ్లీ కొత్తగా షాపులు నిర్మించడం పూర్తిగా అనవసరమని, దీనివల్ల ఎవరికి లబ్ధి చేకూర్చాలనే ఉద్దేశంతో అధికార పార్టీ నాయకులు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అలాగే ప్రస్తుతం మార్కెట్ యార్డ్ నిర్మాణం చేపడుతున్న స్థలాన్ని వాహనాల పార్కింగ్‌కు కేటాయించాలని, తద్వారా మార్కెట్‌కు వచ్చే ప్రజలకు,



వ్యాపారులకు సౌకర్యం కలుగుతుందని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ శేరిలింగంపల్లి డివిజన్ అధ్యక్షులు కిశోర్ ముదిరాజ్, మాజీ జిల్లా అధికార ప్రతినిధి మారం వెంకట్, చందానగర్ డివిజన్ మాజీ అధ్యక్షుడు రాకేష్ దుబే, చందానగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కృష్ణకాంత్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

# సిద్దిక్ నగర్ సంతను ఒకే రోజుకు పరిమితం చేయాలని కమిషనర్‌కు వినతి





కొండాపూర్,మేజర్ న్యూస్ : అంజయ్య నగర్ పరిధిలోని సిద్దిక్ నగర్ కాలనీలో ప్రతి శుక్రవారం, ఆదివారం రెండు రోజులు నిర్వహిస్తున్న సంతను వారంలో ఒకే రోజుకు పరిమితం చేయాలని డివిజన్ నాయకులు ఆంజనేయులు సాగర్ సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీజనను కలిసి వినతిపత్రం అందజేశారు. ఐటీ కారిడార్‌కు సమీపంలో ఉన్న సిద్దిక్ నగర్ ప్రాంతంలో ఇప్పటికే భారీ వాహన రాకపోకలు కొనసాగుతుండగా, వరుసగా రెండు రోజులు సంత నిర్వహించడం వల్ల తీవ్ర ట్రాఫిక్ రద్దీ ఏర్పడి స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్, ఫైర్ సర్వీస్ వాహనాలు సకాలంలో వెళ్లలేని పరిస్థితి నెల కొంటున్నందున ప్రజల ప్రాణ భద్రతకు ముప్పు ఏర్పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సంతను వారంలో ఒకే రోజు నిర్వహించేలా తక్షణ చర్యలు తీసుకుని ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని ఆయన కమిషనర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో సిద్దిక్ నగర్ జనరల్ సెక్రటరీ రవీందర్ రెడ్డి, సంతోష్, రాము, శ్రీను, దిలీప్, గురు, రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిఘా నేత్రాలు అందజేసిన అభిషేక్ యాదవ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు (నిఘానేత్రాలు) ముఖ్యపాత్ర వహిస్తాయని మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. సోమవారం బగిఖానా బస్తీలో బిజెపి నాయకులు అభిషేక్ యాదవ్ అందించిన నిఘానేత్రాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చింతల మాట్లాడుతూ, నేరాల నియంత్రణ కోసం ప్రతి బస్తీ వాసులు సీసీ కెమెరాలను స్వచ్ఛందంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. నేరాల నియంత్రణలో పోలీసులతో పాటు పౌరులకు కూడా ముఖ్యపాత్ర ఉంటుందన్నారు. సీసీ కెమెరాలు అందించిన అభిషేక్ యాదవ్ ను చింతల ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, బస్తీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# 'కుమ్మెర బాధితులకు తక్షణమే న్యాయం జరగాలి'



ముషీరాబాద్,మేజర్ న్యూస్ : తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ ఆధ్వర్యంలో కుమ్మెర బాధితులకు న్యాయం జరగాలని, బీసీ రక్షణ చట్టం తీసుకురావాలని కోరుతూ ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీసీనేతలు జాజుల శ్రీనివాస్‌గౌడ్,ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ,గుజ్జకృష్ణ , కుందారం గణేషాచారి తదితరులు ఈ ధర్నాకు సంఘీభావం తెలిపారు. చాకలి, బీసీలు,దళితులపై దాడులు జరుగుతున్నాయని, ప్రభుత్వం బాధితులకు రక్షణ ఇవ్వకుండా నేరస్తులను రక్షిస్తుందని ఎర్రసత్యనారాయణ ఆరోపించారు. చట్టపరంగా బీసీలకు రక్షణ చట్టాలు తీసుకురావాలని అసెంబ్లీలో ఈమేరకు చట్టం తీసుకురావాలని కోరారు. బీసీనేతలు నారగోని, ప్రొ.మురళీమనోహర్, వి.జానయ్య, ఎస్.హరిశంకర్, బర్కా కృష్ణ, వేముల రామకృష్ణ శ్రావణి తదితరులు ఈ ధర్నాలో పాల్గొన్నారు. కొమ్మెర బాధితులకు సత్వరమే న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని వారు కోరారు. పి.సతీశ్, సుధాకర్ ముదిరాజ్, పాండు యాదవ్ సాగర్, సంధ్య, మధుసూదన్‌బాబు తదితరులు ఈ ధర్నాలో పాల్గొన్నారు.

# ఫెర్నాండేజ్ ఆధ్వర్యంలో గైనకాలజీ మాస్టర్ క్లాస్



అమీర్‌పేట,మేజర్ న్యూస్:నగరంలోని ఫెర్నాండెజ్ హాస్పిటల్ ఎడ్యుకేషనల్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బేసిక్స్ అండ్ బియాండ్ పేరుతో మినిమల్లీ ఇన్వేసివ్ గైనక్ అండ్ పెల్విక్ సర్జరీపై ప్రతిష్ఠాత్మక మాస్టర్‌క్లాస్ నిర్వహించారు. ఈ ఇంటెన్సివ్ సీఎంఈ కార్యక్రమంలో తెలంగాణ, పొరుగు రాష్ట్రాల నుంచి సుమారు 140 మంది వైద్య నిపుణులు, రెసిడెంట్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు పాల్గొన్నారు. వైద్య రంగంలో వస్తున్న అత్యాధునిక మార్పులను అందిపుచ్చుకోవడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం సాగింది. ?ఈ శిక్షణా శిబిరంలో దేశంలోని ప్రముఖ శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ వి.పి.పైలీ, డాక్టర్ హఫీజ్ రెహమాన్ మాట్లాడుతూ తమ ఐదు దశాబ్దాల అనుభవాన్ని పంచుకున్నారు. సిద్ధాంతపరమైన జ్ఞానంతో పాటు లైవ్ సర్జికల్ ప్రదర్శనల ద్వారా శస్త్రచికిత్సలో ఎదురయ్యే క్లిష్ట పరిస్థితులను ఎలా అధిగమించాలో వివరించారు. ఫెర్నాండెజ్ హాస్పిటల్ ప్రతినిధులు డాక్టర్ కృపా పటాలయ్, సీఈఓ సమీర్ వియోరా కూడా ఈ విద్యా సెషన్లలో పాల్గొని సమర్థవంతమైన చికిత్సా విధానాలపై అవగాహన కల్పించారు. ?ప్రధానంగా లాపరోస్కోపిక్ హిస్టెరెక్టమీ, ఎండోమెట్రియోసిస్ సర్జరీ, మయోమెక్టమీ, పెరినియల్ టియర్ రిపేర్ వంటి సంక్లిష్టమైన శస్త్రచికిత్సల గురించి లోతైన చర్చలు జరిగాయి. శస్త్రచికిత్స సమయంలో తలెత్తే ఇబ్బందులను నివారించడం, రోగులకు తక్కువ సమయంలో మెరుగైన ఫలితాలను అందించే మెళకువలపై మాస్టర్‌క్లాస్ దృష్టి సారించిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా వైద్యుల్లో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించడం గైనకాలజీ రంగంలో విప్లవాత్మక మార్పులకు దారితీస్తుం దని ప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# "విద్యార్థులు కృత్రిమ మేధస్సుతో పోటీపడాలి"

### సంస్కృతి పాఠశాలలో మెరిసిన విద్యా - వైజ్ఞానిక ప్రదర్శన



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :విద్యార్థులు రాబోయే కాలానికి సిద్ధమవ్వాలంటే కృత్రిమ మేధస్సుతో (ఏఐ) పోటీపడే స్థాయికి ఎదగాలని
తెలంగాణ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కె. రామేశ్వర్ రెడ్డి  అన్నారు. జగద్గిరిగుట్టలోని రాజీవ్ గృహకల్ప ప్రాంతంలోని సంస్కృతి పాఠశాలలో నిర్వహించిన విద్యా--వైజ్ఞానిక ప్రదర్శనను ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన కార్యాచరణ నమూనాలు, భౌతిక రసాయన శాస్త్ర ప్రయోగాలను ఆయన పరిశీలించారు. పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు వినూత్న ఆలోచనలతో ప్రాజెక్టులు రూపొందించడం అభినందనీయమని పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ కాలంలో విద్యార్థులు సృజనాత్మకతను పెంపొందించుకుని ఆధునిక సాంకేతికతను నేర్చుకోవాలని సూచించారు. విద్యార్థులు నిర్వహించిన రక్తగ్రూప్ పరీక్షల్లో ఆయన పాల్గొని పరీక్ష చేయించుకున్నారు. పాఠశాలకు చెందిన సుమారు 60 మంది తల్లిదండ్రులకు విద్యార్థులే రక్తగ్రూప్ పరీక్షలు నిర్వహించి వివరాలు తెలియజేశారు. విద్యార్థుల ప్రతిభను ఆయన అభినందించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గడ్డమీది బాలరాజు, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బిర్రు ఆంజనేయులు, గ్రేటర్ కుత్బుల్లాపూర్ అధ్యక్షులు వినోద్ జాదవ్, వైష్ణవి విద్యాసంస్థల సమూహం చైర్మన్ సిహెచ్ నరసింహులు గౌడ్, సురభి విద్యాలయం కరస్పాండెంట్ నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# బండా రవి పాల్  రెడ్డికి డాక్టరేట్



హైదరాబాద్, మేజర్ న్యూస్ : విద్యారంగంలో విశిష్ట సేవలు అందించి నందుకు గాను రవి పాల్ రెడ్డి కి ఎడ్యుకేషనల్ అండ్ పీస్ కౌన్సిల్ సంస్థ గౌరవ డాక్టరేట్ పురస్కారం సోమవారం అందజేసింది. సమాజ అభివృద్ధి కి ఆయన సేవలు వెలకట్టలేనివని అవార్డు కమిటీ ఆయన్ను ఈ సందర్భంగా ప్రశంసించింది. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత రవి పాల్ రెడ్డి మాట్లాడుతూ సమాజ సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు.

### మౌలానా ఆజాద్ మెమోరియల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః ఇంటర్మీడియేట్ పరీక్షల నేపథ్యంలో జిల్లాలో ఏర్పాటు చేసిన అన్ని పరీక్ష కేంద్రాల్లో మౌళిక వసతులు కల్పించడం జరిగిందని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. సోమవారం ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్ష నిర్వహణ సందర్భంగా మౌలానా ఆజాద్ మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి, విద్యార్థులు పరీక్ష రాస్తున్న నిర్వహణ తీరును పరిశీలించారు. జిల్లాలోని ఇంటర్మీడియేట్ పరీక్షల నిర్వహణకై 217 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేవిధంగా కేంద్రాల్లో తగిన మౌళిక వసతులు కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియేట్ అధికారి ఒడ్డెన్న,కళాశాల ప్రిన్సిపాల్ అరుంధతి, సిసిఓ శివరామకృష్ణ, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోమటికుంట చెరువు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి : ఆకుల సతీష్



నిజాంపేట్ మేజర్ న్యూస్ :    బాచుపల్లి ప్రాంతంలోని కోమటికుంట సరస్సు ఎఫ్టీఎల్, బఫర్ జోన్‌లో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌కు ఆకుల సతీష్ సోమవారం ఫిర్యాదు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాచుపల్లిలోని కోమటికుంట సరస్సు ఒక గుర్తింపు పొందిన జలాశయం అని, దాని పూర్తి నిల్వ స్థాయి ఎఫ్టీఎల్, బఫర్ జోన్ ప్రాంతాలు చట్టపరంగా రక్షించబడాల్సినవని తెలిపారు. అయితే ఓ నిర్మాణ సంస్థ బ్లాకులు 8, 9 నిర్మాణాలను ఎఫ్టీఎల్, బఫర్ జోన్ పరిధిలో చేపట్టినట్లు గతంలో నిర్వహించిన సంయుక్త అధికారిక పరిశీలనల్లో వెల్లడైందన్నారు.

ఈ విషయంపై సంబంధిత శాఖలు రెండు సార్లు తనిఖీలు నిర్వహించి నివేదికలు సమర్పించాయని, అలాగే బాచుపల్లి పోలీస్ స్టేషన్‌లో రెండు క్రిమినల్ కేసులు కూడా నమోదు చేయబడ్డాయని తెలిపారు.  హైకోర్టు 09-09-2025న ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం హైడ్రా, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు రికార్డుల పరిశీలన, పునఃసర్వే, సరిహద్దుల గుర్తింపు చేసి అక్రమ నిర్మాణాలపై మూడు నెలల్లో చర్యలు పూర్తి చేయాలని ఆదేశించిందన్నారు. అయితే ఇప్పటివరకు తుది డీమార్కేషన్ లేదా సర్వే పూర్తిచేయకపోవడమే కాకుండా అక్రమ నిర్మాణాలపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. అదేవిధంగా హెచ్ఎండిఏ కమిషనర్ సెప్టెంబర్ నెలలో ఇచ్చిన ఆదేశాల ప్రకారం రివైజ్డ్ ఎన్వోసీ లేకుండా బ్లాకులు 8, 9 నిర్మాణాలు కొనసాగుతున్నాయని, సాగునీటి, రెవెన్యూ శాఖల తప్పనిసరి ఎన్ఓసిలు లేకుండానే పనులు సాగుతున్నాయని తెలిపారు. ఇది చట్టపరమైన నిబంధనల ఉల్లంఘన మాత్రమే కాకుండా న్యాయస్థాన ఉత్తర్వులకు విరుద్ధమని అన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు చెరువు ఎఫ్టీఎల్, బఫర్ జోన్‌లో రివైజ్డ్ ఎన్ఓసి లేకుండా జరుగుతున్న బ్లాకులు 8, 9 నిర్మాణాలను తక్షణమే నిలిపివేసి, కోమటికుంట చెరువును పరిరక్షించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ కోరారు. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, శ్రీనివాస్, ఈశ్వర్ రెడ్డి, ఎల్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 'వర్మ్యాస్ షీ రైడ్స్' ఘన ఆరంభం




మాదాపూర్,మేజర్ న్యూస్ :   అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని వర్మ్యాస్ ఆటోమొబైల్స్ సంస్థ ఆధ్వర్యంలో 'వర్మ్యాస్ షీ రైడ్స్' ప్రోగ్రాం వైభవంగా ప్రారంభమైంది. నర్సింగ్‌లోని శ్రీ గోల్డెన్ మెడోస్ గ్రీన్ వాలీ వెల్ఫేర్ సొసైటీలో జరిగిన ఈ కార్యక్రమం మహిళా సాధికారతకు నూతన దిశను సూచించింది. కార్యక్రమానికి మాజీ సామాజిక సంక్షేమ శాఖ మంత్రి కొండ్రు పుష్ప లీల ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా పలు రంగాల్లో ప్రతిభ కనబరిచి అగ్రగాములుగా నిలిచిన అగ్రవాల్ సమాజ్ తెలంగాణకు చెందిన 25 మంది మహిళామణులను ప్రతిష్టాత్మక 'వర్మ్యాస్ విమెన్ ఎక్సలెన్స్ అవార్డ్స్'తో సత్కరించారు. మహిళల సేవలను గుర్తిస్తూ సంస్థ అందించిన ఈ పురస్కారాలు సభలో విశేష ఆకర్షణగా నిలిచాయి. సంస్థ చైర్మన్ రామ్ వేమిరెడ్డి మాట్లాడుతూ, మహిళల కోసం ప్రత్యేకంగా రూపొందించిన డిజైన్ స్కూటర్లు మరియు మహిళా భాగస్వామ్యంతో నడిచే డీలర్‌షిప్‌ల ప్రారంభం ఎంతో సంతోషంగా ఉందన్నారు. సంస్థలో మహిళలు మరియు విద్యార్థినుల కోసం ఉద్యోగాలలో 30 శాతం రిజర్వేషన్ కేటాయించినట్లు వెల్లడించారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు వర్మ్యాస్ షీ రైడ్స్ కార్యక్రమం తోడ్పడుతుందని తెలిపారు. కార్యక్రమంలో శైలేంద్ర సరోజ్ మరియు అగ్రవాల్ సమాజ్ ప్రతినిధులు పాల్గొని మహిళా సాధికారతపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. మహిళల అభివృద్ధికి సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని వారు పేర్కొన్నారు.

# ఏఐతో పోటీపడే స్థాయిలో విద్యార్థులు తమ ప్రతిభను పెంపొందించుకోవాలి : రామేశ్వర్ రెడ్డి




జీడిమెట్ల మేజర్ న్యూస్ :   విద్యార్థులు ఏఐతో పోటీపడే స్థాయిలో తమ ప్రతిభను పెంపొందించుకోవాలని, రానున్న కాలం కృత్రిమ మేథ (ఏఐ)దేనని  ట్రస్మా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కె. రామేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం జగద్గిరిగుట్టలోని రాజీవ్ గృహకల్పలో ఉన్న సంస్కృతి పాఠశాలలో ఏర్పాటు చేసిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన నమూనాలు, వర్కింగ్ మోడళ్లు, భౌతిక, రసాయన శాస్త్ర ప్రయోగాలను పరిశీలించారు. విద్యార్థుల సృజనాత్మకత, శాస్త్రీయ దృక్పథం ఎంతో ఆకట్టుకుందని అభినందించారు. ప్రస్తుత కాలంలో ఏఐ విస్తృతంగా ప్రాచుర్యంలోకి వస్తున్న తరుణంలో, పాఠశాల స్థాయిలోనే వినూత్న ఆలోచనలతో ప్రాజెక్టులు రూపొందించడం అభినందనీయమని పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని అర్థం చేసుకుని, సృజనాత్మకతతో ముందుకు సాగితేనే భవిష్యత్తులో సక్సెస్ సాధించగలరని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన బ్లడ్ గ్రూప్ పరీక్షల్లో ఆయన పాల్గొని రక్త పరీక్ష చేయించుకున్నారు. పాఠశాలకు చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు సుమారు 60 మందికి విద్యార్థులే బ్లడ్ గ్రూప్ పరీక్షలు నిర్వహించి వారి గ్రూపులను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గడ్డమీది బాలరాజు, ట్రస్మా మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బిర్రు ఆంజనేయులు, ట్రాపసా గ్రేటర్ కుత్బుల్లాపూర్ అధ్యక్షులు వినోద్ జాదవ్, వైష్ణవి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ సిహెచ్ నరసింహులు గౌడ్, సురభి విద్యాలయం కరస్పాండెంట్ నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి : ఎమ్మెల్యే గాంధీ



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.సోమవారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గజానన్ సొసైటీ కాలనీ లో రూ.80 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన నూతన సీసీ రోడ్డు ను ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోడ్డు ద్వారా కాలనీ ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా కల్పించడంతో పాటు పెద్ద ఉపశమనం లభిస్తుందని తెలిపారు.శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు కృషి కొనసాగిస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు మంత్రిప్రగడ సత్యనారాయణ, ప్రభాకర్ రెడ్డి, కిరణ్, ఇంద్రారెడ్డి, లక్ష్మణ్, మహాదేవ్, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కార్యకర్తలు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# సమాజంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలి : డాక్టర్ కోట నీలిమ



అమీర్‌పేట ,మేజర్ న్యూస్: ఉన్నత విద్య ద్వారానే పేదరికాన్ని జయించవచ్చని.. విద్యార్థులు కష్టపడి చదివి సమాజంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి డాక్టర్ కోట నీలిమ పిలుపునిచ్చారు. సోమవారం సనత్ నగర్ డివిజన్ లో సీనియర్ నాయకుడు ప్రమోద్ కుటుంబ సభ్యుల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్య ఆహ్వానితులుగా పాల్గొన్నారు. దివంగత నాగభూషణం, బాలరాజ్ స్మారకార్థం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నీలిమ మాట్లాడుతూ విద్యకు కులమతాల అడ్డుగోడలు లేవని, చదువు ఒక్కటే మనిషి జీవితాన్ని మార్చే శక్తివంతమైన ఆయుధమని పేర్కొన్నారు. ?ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, పేద విద్యార్థుల అభ్యున్నతికి దాతలు ముందుకు రావాలని కోట నీలిమ విజ్ఞప్తి చేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని, అందరి మన్ననలు పొందేలా ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. సేవా దృక్పథంతో విద్యార్థులకు తోడ్పాటునందిస్తున్న ప్రమోద్ బృందాన్ని ఈ సందర్భంగా ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# కూకట్‌పల్లిలో చలివేంద్రం ప్రారంభం

## పవన్ కుమార్ సేవా భావాన్ని ప్రశంసించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు






కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం దయార్గూడ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద సిరిగిరి పవన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రారంభించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని స్థానిక ప్రజలకు చల్లని తాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ చలివేంద్రం ఏర్పాటు చేసిన పవన్ కుమార్ సేవా స్ఫూర్తి అభినందనీయమని కొనియాడారు. ప్రజల అవసరాలను గుర్తించి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సేవా కార్యక్రమాలు చేపట్టడం సమాజానికి ఆదర్శమని ఆయన పేర్కొన్నారు. యువత సామాజిక బాధ్యతతో ముందుకు వస్తే సమాజంలో మంచి మార్పులు సాధ్యమవుతాయని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల మధ్య ఉండి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న పవన్ కుమార్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మాణిక్యం, మేకల నర్సింగరావు, సంతోష్, ప్రభాకర్, బొట్టు విష్ణు, వెంకటేష్ నాగరాజు, సురేష్, చైతన్య యాదవ్, సంతోష్ యాదవ్, మహేష్, అభిలాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

# వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వివేకానంద్



గాజులరామారం మేజర్ న్యూస్ : 125వ గాజుల రామారం డివిజన్ పరిధిలోని కట్టమైసమ్మ బస్తి వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యాలయాన్ని సోమవారం కె. పి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా అవసరాలకు అనుగుణంగా కాలనీ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యకలాపాల నిర్వహణకు ఈ కార్యాలయం ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. బస్తీ వాసులంతా ఐకమత్యంతో పనిచేసినప్పుడే కాలనీ సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పీట్ల మధు, గౌరవ అధ్యక్షులు అంబదాసు, ఉపాధ్యక్షులు కాజా, తిమ్మయ్య, ప్రధాన కార్యదర్శి డి. లక్ష్మి, సంయుక్త కార్యదర్శి ఎండి. కలాం, కోశాధికారి మల్లారెడ్డి, కార్యదర్శి వి. శ్రీను, పాక్స్ డైరెక్టర్ పరుశ శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, అడ్వకేట్ కమలాకర్, ఇమ్రాన్ బేగ్, తెలంగాణ సాయి, మూసా ఖాన్, బోయిని మహేష్, తారా సింగ్, దూలప్ప, చెట్ల వెంకటేష్, నవీన్, ప్రసాద్, శివా నాయక్, శ్రావణ్, హుస్సేన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# జనవాసాల మధ్య సెల్ టవర్ వద్దు

## పాపిరెడ్డి కాలనీలో సెల్ టవర్ నిర్మాణానికి తీవ్ర వ్యతిరేకత




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శ్రీ పాపిరెడ్డి కాలనీలో ప్రతిపాదిత సెల్ టవర్ నిర్మాణాన్ని కాలనీ వాసులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ప్రజల ఆరోగ్యం, ముఖ్యంగాచిన్న పిల్లల బధ్రతను కాపాడుకోవాలనే ఉద్దేశ్యంతో కాలనీ వాసులమంతా సెల్ టవర్ నిర్మాణ ప్రతిపాదితను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని కాలనీ వాసులు తెలిపారు. నివాస ప్రాంతాల్లో సెల్ టవర్లు ఏర్పాటు చేయడం వలన వెలువడే విద్యుత్ చుంబక తరంగాలు ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని వారు ఆంధోలన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు, చిన్న పిల్లలు, వృద్ధుల ఆరోగ్యంపై దీర్ఘకాలిక ప్రభావాలు ఉంటాయని వారు పేర్కొన్నారు. ఈ విషయంపై కాలనీవాసులు సంబందిత మున్సిపల్, విద్యుత్ శాఖ అధికారులకు లిఖిత పూర్వక ఫిర్యాదు చేశామని, వెంటనే టవర్ నిర్మాణాన్ని నిలిపి వేయాలని వారు కోరారు. లేని పక్షంలో శాంతియుత నిరసన కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్దంగా ఉన్నామని, ప్రజల ఆరోగ్యం – బధ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని అందుకోసం సెల్ టవర్ నిర్మాణ అనుమతులు రద్దు చేయాలని శ్రీ పాపిరెడ్డి కాలనీ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

### దోమల నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలి : పాలబిందెల శ్రీనివాస్




నిజాంపేట్ మేజర్ న్యూస్ : జీహెచ్ఎంసీ నిజాంపేట్ సర్కిల్ పరిధిలో దోమల సమస్య తీవ్రరూపం దాల్చుతోందని, వెంటనే నివారణ చర్యలు చేపట్టాలని సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ అధికారులను కోరారు. సోమవారం సిపిఐ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని చెరువులు, కుంటలు గుర్రపు డెక్కలతో నిండిపోవడంతో దోమలు విపరీతంగా పెరుగుతున్నాయని తెలిపారు. దోమల పెరుగుదల వల్ల ప్రజలు వివిధ వ్యాధులకు గురయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు తక్షణమే చెరువులు, కుంటలను శుభ్రపరిచి, ఫాగింగ్, ఇతర నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సమస్యను నిర్లక్ష్యం చేస్తే ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పొన్నకంటి దస్తగిరి, పి. కవిత, శివరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# టి.బి. రోగులకు పోషకాహారం అందించుటకు "ప్రాజెక్ట్ ఓజస్"ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి







సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టి.బి.వ్యాధిగ్రస్తులకు మెడిసిన్స్‌తోపాటు పోషకాహారం అందిస్తే,వ్యాధిని త్వరితగతిన నిర్మూలించవచ్చని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. సోమవారం నాంపల్లిలోని కేర్ ఆసుపత్రిలో టి.బి. రోగులకు పోషకాహారం అందించేదిశగా కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద "ప్రాజెక్ట్ ఓజస్" కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ట్యూబర్‌కులోసిస్ క సంక్రమణ వ్యాధిఅని, ఇది బ్యాక్టిరియావల్ల వస్తుందని, సమయానికి గుర్తించి,సరైన చికిత్స తీసుకుంటే పూర్తిగా నయం అవుతుందన్నారు. టి.బి.ని ఆపహాస్యంగా చూడకూడదని,ఇది సమాజంలోని అన్ని వర్గాల వారిని ప్రభావితం చేసే వ్యాధిఅని ఆమె చెప్పారు. టి.బి. వ్యాధి ఇన్‌స్ఫెక్షన వల్ల వచ్చినప్పటికి, పోషకాహారలోపం శరీర రోగ నిరోధక శక్తిని తగ్గించి టి.బి. వ్యాధి ప్రబలడానికి కారణమవుతుందని,ప్రొటీన్లు,సూక్ష్మ పోషకాల లోపంవల్ల రోగ నిరోధక శక్తి తగ్గుతుందన్నారు. ప్రజలు సమతుల్యంలో ఆహారం తీసుకోవాలని, ప్రొటీన్,పోషకాలు అధికంగా ఉండే ఆహారాన్ని వినియోగించాలన్నారు. టి.బి.కేవలం ఊపిరితిత్తులకే కాకుండా శరీరంలోని ఇతర భాగాలకు కూడా ప్రభావితం చేయగలదని,అందువల్ల ప్రారంభ దశలోనే స్క్రీనింగ్‌ద్వారా గుర్తించడం అత్యంత ముఖ్యమని, చికిత్సను పూర్తిగా తీసుకోకపోతే,వ్యాధి తీవ్రమై ఔషద నిరోధక రూపాలకు దారితీసే అవకాశం ఉందని ఆమె హెచ్చరించారు. జిల్లాలో ప్రస్తుతం 19 టి.బి. చికిత్స కేంద్రాలు పనిచేస్తున్నాయని,10వేలకుపైగా టి.బి. రోగులు చికిత్స పొందుతున్నారని,ఇప్పటివరకు 7.5 లక్షల మందికి పైగా స్క్రీనింగ్ నిర్వహించగా, రాబోయే నెలల్లో మరిన్ని 2.5 లక్షల మందికి స్క్రీనింగ్ నిర్వహించనున్నట్లు ఆమె చెప్పారు. ఒక టి.బి. రోగి చికిత్స లేకపోతే గాలిమార్గంద్వారా పలువురికి వ్యాధిని వ్యాప్తి చేయగలదని,అందుకు ప్రజలు స్వచ్ఛంధంగా టి.బి. స్క్రీనింగ్‌కు ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా టి.బి. రోగులకు పోషకాహార కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్‌ఓ డా. వెంకటి, జిల్లా టి.బి. నియంత్రణ అధికారి డా. చల్లాదేవి, కేర్ ఆసుపత్రి తపు పవన్‌కుమార్, నిఖీల్ మాథూర్,జగతి ఫౌండేషన్ తరపున దుర్గా కళ్యాణి,డా. ఫైజాన్ అజీజ్, ఫల్మనాలజిస్ట్,కేర్ ఆసుపత్రి సిబ్బంది,వ్యాధిగ్రస్తులు పాల్గొన్నారు.

# తిరుపతిలోని క్యారేజ్ రిపేర్ షాపు తనిఖీ

## దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ





హైదరాబాద్, మేజర్‌న్యూస్ : దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ తిరుపతిలోని క్యారేజ్ రిపేర్ షాప్ (సి.ఆర్.ఎస్)ను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో ఆయనతో పాటు తిరుపతిలోని క్యారేజ్ రిపేర్ షాప్ చీఫ్ వర్క్‌షాప్ మేనేజర్ ఎస్. శ్రీనివాస్, గుంతకల్లు డివిజన్ అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్ యు. సుధాకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు .జనరల్ మేనేజర్ క్యారేజ్ రిపేర్ వర్క్‌షాప్‌లో క్షుణ్ణంగా నిర్వహించిన సి.బి.ఆర్ షాప్ తనిఖీలో, షాప్ పనితీరుతోపాటు వందే భారత్ కోచ్‌లు, సాంప్రదాయ ఎ.సి కోచ్‌లను కూడా తనిఖీ చేశారు. ఇంకా, జనరల్ మేనేజర్ సి.ఎఫ్ (క్యారేజ్ ఫిట్టింగ్) షాప్, బోగీ సెక్షన్, వీల్ ప్రెస్ మెషిన్, ఎ.జె.టి.బి(ఆటోమేటిక్ జర్నల్ టర్నింగ్ ఉబరనిషింగ్) మెషిన్ వంటి ప్రతి విభాగం పనిని సమీక్షించడం ద్వారా మొత్తం వర్క్‌షాప్ ప్రాంగణాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. జనరల్ మేనేజర్ అవుట్‌గోయింగ్ షాప్‌లోని కోచ్‌లను, బయో-టాయిలెట్లను, ఓవర్‌హాలింగ్ సెక్షన్‌ను తనిఖీ చేశారు. సంజయ్ కుమార్ శ్రీవాస్తవ వర్క్‌షాప్‌లో అందుబాటులో ఉన్న భద్రతా పరికరాలను పరిశీలించారు. వర్క్‌షాప్ సిబ్బందితో సంభాషించారు. విధుల్లో ఉన్నప్పుడు పాటించాల్సిన భద్రతా జాగ్రత్తల గురించి అడిగి తెలుసుకున్నారు. వర్క్‌షాప్ అధికారులు మాస్టర్ ప్లాన్‌ను జనరల్ మేనేజర్‌కు వివరించారు. వర్క్‌షాప్ విస్తరణకు సంబందించిన భవిష్యత్తు ప్రణాళికల గురించి వివరించారు. క్యారేజ్ రిపేర్ వర్క్‌షాప్ అధికారులు వర్క్‌షాప్ పనితీరు, పురోగతిని గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు. తదుపరి చర్యల గురించి చర్చించారు. ఈ తనిఖీ సమయంలో జనరల్ మేనేజర్ ట్రేడ్ యూనియన్ ప్రతినిధులతో సంభాషించి విజ్ఞప్తులను స్వీకరించారు. సంజయ్ కుమార్ శ్రీవాస్తవ ఉత్పాదకత, నాణ్యత, అన్నింటికంటే మించి హౌస్ కీపింగ్, ప్రయాణీకుల భద్రతను పెంపొందించడానికి సాంకేతిక మెరుగుదల చొరవలతో మార్పులను స్వీకరించడానికి చేసిన ప్రయత్నాలకుగాను అధికారులు,ఆల్విన్ కాలనీ సర్కిల్‌లో ప్రజావాణి ఫిర్యాదుల స్వీకరణ కూకట్ పల్లి మేజర్ న్యూస్, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ సర్కిల్--51లో ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా మొత్తం 07 ఫిర్యాదులు అందినట్లు సర్కిల్ ఉప కమిషనర్ చాముండేశ్వరి తెలిపారు. **విభాగాల వారీగా అందిన ఫిర్యాదులు..** పట్టణ ప్రణాళిక 3, రెవెన్యూ 1, యూసీడీ 0, ఇంజనీరింగ్ 2, పారిశుధ్యం 1 అందిన ఫిర్యాదులను సంబంధిత విభాగాల అధికారులకు వెంటనే పంపించి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు ఉప కమిషనర్ పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని త్వరితగతిన పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని ఆమె స్పష్టం చేశారు.

# సామాజిక సేవకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలి

## మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటి అధ్యక్షుడు చేపూరి శంకర్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసామాజిక సేవకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని, సామాజిక సేవతో ఆత్మ సంతృప్తి కలుగుతుందని మదర్ తెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షుడు చేపూరి శంకర్ తెలిపారు. సామాజిక కార్యక్రమాలలో భాగంగా సోమవారం ఆయన రెడీ టు సర్వ్ ఫౌండేషన్ లో వృద్దులకు అన్నదానం, పండ్లు పంపిణీ చేశారు. అనాథలకు ఆశ్రయం కల్పించడం, నిరుపేదలకు బరోసా అందించడం మానవులుగా మన విధి అని ఈ సందర్భంగా చేపూరి శంకర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకురాలు చేపూరి సునీతరాణి, వెంకట ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజలకు కౌలె జగన్నాథం హోళీ శుభాకాంక్షలు

### స్నేహ బంధాలను బలోపేతం చేసే వేడుక హోళీ

### బడుగులలో వెలుగులు నింపాలి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃహోళీ అనేది హిందువుల రంగుల పండుగ అని, వసంత కాలంలో వచ్చే ఈ పండుగను మన దేశ ప్రజలకే కాకుండా ఇతర దేశాల వారు జరుపుకుంటారని అలాంటి హోళీ పండుగ బడుగుల జీవితాల్లో వెలుగులు నింపాలని అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాధం ఆకాంక్షించారు. వసంత కాలపు రాకను సూచించే ప్రధాన పండగ హోళీ అని, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ఫాల్గుణ పౌర్ణమి నాడు ప్రజలురంగులు చల్లుకుంటూ ఆనందాన్ని పంచుకుంటారని ఈ సందర్భంగా జగన్నాదం వివరించారు. ఇది స్నేహ బంధాలను బలోపేతం చేసే సామాజిక వేడుక అంటు తెలంగాణ ప్రజలకు హోళీ శుభాకాంక్షలు తెలిపారు

# గంగదారి నారాయణ యాదవ్ మృతి యాదవ సమాజానికి తీరని లోటు

### నారాయణ యాదవ సమాజానికి చేసిన సేవలు మరువలేనివి

### నారాయణ పార్దీవ దేహానికి డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ నివాళ్లు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃగంగదారి నారాయణ యాదవ్ మృతి యాదవ, బిసి సమాజానికి తీరని లోటని యాదవ జెఎసి ఛైర్మన్ డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ అన్నారు. సోమవారం హైదరాబాద్ గాజుల రామారం లో నారాయణ యాదవ్ పార్థీవ దేహం వద్ద యాదవ జెఎసిఛైర్మన్ డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణ యాదవ్ సమాజానికి ఎంతో సేవ చేసిన గొప్ప నాయకుడన్నారు. నిరంతరం యాదవులు, పేద ప్రజల అభ్యున్నతి కోసం పాటు పడిన గొప్ప వ్యక్తి అని గుర్తు చేశారు. యాదవులు, బిసిలు, పేద ప్రజలు న్యాయ పరమైన సమస్యలను పరిష్కరించడానికి నిరంతరం కృషి చేశారన్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో యాదవులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరంలో ఆయన సేవలు మరువలేనివన్నారు. నివాళులర్పించిన వారిలో శివ ప్రసాద్ యాదవ్, ఉమ్మడి ఎపి సెక్రటేరియట్ యూనియన్ అధ్యక్షుడు రామకృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, అభిమానులు, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ తాజా మాజీ కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీతో పాటు వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున రాగుల నివాసానికి చేరుకొని పుష్ప గుచ్చాలు అందజేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సంఘాల ప్రతినిధులు రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి చేత కేక్ కట్ చేయించి మిఠాయిలు పంపిణీ చేశారు. వనస్థలిపురం తూర్పు కాలనీల జెఎసి అధ్యక్షుడుగా, కార్పోరేటర్‌గా కొన్ని సంవత్సరాలుగా కాలనీల వాసులకు నిరంతరం అందుబాటులో ఉంటు ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన తాజా మాజీ కార్పోరేటర్ రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి మరిన్ని సేవలు చేయాలని ఈ సందర్భంగా రాగుల అభిమానులు ఆకాంక్షించారు. ముఖ్యంగా కార్పోరేటర్‌గా వనస్థలిని సమస్యలు లేని డివిజన్‌గా తీర్చి దిద్దిన విషయాన్ని ఈ సందర్భంగా కాలనీల వాసులు గుర్తు చేశారు.

# తెలంగాణ రాష్ట్రం ఆత్మ కళలు-కళలు సంస్కృతికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు





సిటీబ్యూరో,మేజర్న్యూస్ః తెలంగాణ రాష్ట్రం ఆత్మ కళలు,ఆ కళలు సంస్కృతికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీటం వేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. నగరంలోని ఎల్బీ స్టేడియంలో రామదాసు జయంతి ఉత్సవాల్లో ఉప ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ నేల గర్వించదగ్గ గొప్ప వాగ్గేయకారుడు,భద్రాచల రామదాసు అన ఆయన కొనియాడారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలోని కళాకారులకు, సాంస్కృతిక వైభవానికి పూర్వ వైభవం తీసుకువచ్చేలా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. గత రెండు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం సాధించిన ఆనేక విజయాలను రాష్ట అభివృద్ధి గురించి సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో ఆనేక కార్యక్రమాలతో ప్రజలకు వివరించారు. నేలకొండపల్లిలో జన్మించిన గోపన్న తన భక్తితో, కీర్తనలతో భక్త రామదాసుగా చిరస్థాయిగా నిలిచిపోయారని ఆయన కొనియాడారు. ఆయన కట్టిన భద్రాచలం ఆలయం,రాసిన కీర్తనలు ప్రతి తెలుగువారి గుండెల్లో నిలిచిపోయావన్నారు. రాష్ట్ర విభజన తర్వాత మన ప్రాంత వాగ్గేయకారుల గొప్పతనాన్ని చాటిచెప్పేలా ఇటాంటి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. చైతన్యానికి కళలే ఆయువుపట్టని,తెలంగాణ గ్రామాల్లోని ప్రతి సమస్యకు కళారూపాల ద్వారానే పరిష్కారానాఇ్న,చైతన్యాన్ని తీసుకువచ్చిన చరిత్ర మనదన్నారు.

# వనస్థలిపురం కాపు సంఘం భవనంలో ఘనంగా దివంగత వంగవీటి మోహనరర కాంస్య విగ్రహ ఆవిష్కరణ

- హాజరైన ప్రజా ప్రతినిదులు, కాపు సంఘం నాయకులు, అభిమానులు
- బడుగుల నేత వంగవీటి మోహనరం
- పేదల అభ్యున్నతికి రంగా సేవలు మరువలేనివి
- రంగ కాంస్య విగ్రహావిష్కరణలో కొలిశెట్టి సంజయ్ కుమార్



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃవనస్థలిపురం కాపు సంఘం భవన ఆవరణలో స్వర్గీయ వంగవీటి మోహన రంగ కాంస్యవిగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రజా ప్రతినిధులు, కాపు సంఘం నాయకులు, రంగా అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్న ఈ కార్యక్రమంలో స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షుడు కొలిశెట్టి సంజయ్ కుమార్ పాల్గొని వంగ వీటి మోహన రంగ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సంజయ్ కుమార్ మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి కృషి చేసిన నేత దివంగత వంగవీటి మోహనరంగా తెలుగు రాష్ట్రాల ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోయారని గుర్తు చేశారు. రంగా భౌతికంగా లేక పోయినా తెలుగువారి గుండెల్లో ఎప్పటికి ఉంటారని సంజయ్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం కాపు సంఘం అధ్యక్షుడు ఇమ్మడిశెట్టి శివ కోటేశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శి మొఖమాటం పున్నయ్య, ఉపాధ్యక్షుడు తూము నాగభూషణం నాయుడు, ఆర్గనైజింగ్ సెక్రటరీ తోట హనుమంతరావు, శివ నాగేశ్వర్‌రావు, కాజా శ్రీనివాస్, డాక్టర్ బొగ్గు సురేష్, ఆకుల వెంకటేష్, పలువురు కాపు సంఘం నాయకులు, వంగవీటి అభిమానులు పాల్గొన్నారు.

# దివంగత డా. నర్సింగ్‌దాస్ 11వ వర్ధంతి సందర్భంగా అన్నదాన -వస్త్రదాన కార్యక్రమం

అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్న్యూస్ః స్వర్గీయ డా. నర్సింగ్‌దాస్ 11వ వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం జుమ్మెరాత్‌బజార్‌లోని శ్రీవేంకటేశ్వర క్లినిక్‌లో వర్ధంతి కార్యక్రమం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కుమారుడు డా. ప్రేమ్‌ప్రకాశ్ శర్మ ప్రత్యేకంగా స్థానిక నిరుపేదలకు,రోగులకు అన్నదానంతోపాటు వస్త్రదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హరి వల్లబ్ ,కమల్ శర్మ, టి.డి.పి. నేత కె.డి. దినేష్, అభిలేష్ యాదవ్, ప్రియ శర్మ,ధీరజ్ శర్మ,గౌతం తదితరులు పాల్గొన్నారు. ప్రారంభంలో స్వర్గీయ డా. నర్సింగ్‌దాస్ శర్మ చిత్రపటానికి ఆయన కుమారుడు డా. ప్రేమ్ ప్రకాశ్ శర్మ పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి, అన్నదాన,వస్త్రదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.



## అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన ప్రేమ్ కుమార్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : అంగన్ వాడి కేంద్రంలో పిల్లలకు నాణ్యమైన ఆహారం అందజేయాలని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ మాజీ కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్ సూచిం చారు. సోమవారం ఆయన, డివిజన్ పరిధి లోని బిజెఆర్ నగర్ అంగన్ వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు మమత, రాజ్యలక్ష్మి, అరుణ మాట్లా డుతూ ఈ అంగన్వాడి కేంద్రం లో సుమారు 20 మంది పిల్లలున్నారని, వారికి ఉదయం బ్రేక్ ఫాస్ట్ లో గుడ్డు, మధ్యా హ్నం లంచ్, సాయంత్రం స్నాక్స్ ఇస్తున్నామ ని తెలిపారు. అలాగే గర్భిణీ స్త్రీలకు వారికి కావలసిన మంచి పౌష్టికాహారాన్ని అందజే స్తున్నామన్నారు. ఈ కేంద్రం వద పవర్ బోరు పాడైపోయిందని, రిపేర్ చేయించాలని వారు కోరారు. దీనికి మాజీ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ సానుకూలంగా స్పందించి, అధికారు లతో మాట్లాడారు. వెంటనే బోరు రిపేర్ చేసి వినియోగంలోకి తీసుకుని రావాలని అధికా రులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు మమత, రాజ్యలక్ష్మి, అరుణ, హెల్పర్స్ ప్రమీల, స్వరూప, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బాబు, బస్తి వాసులు షాదుల్లా, ఇబ్రహీం, మహబూబ్, వహీద్ తదితరులు పాల్గొన్నారు

## నేడు పాంబండ ఆలయం మూసివేత

**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (మార్చి 02):**
చంద్రగ్రహణం నేపథ్యంలో నేడు పాంబండ ఆలయం మూసివేస్తున్నట్లు ఆలయ ఈఓ బాలనర్సయ్య, అర్చకుడు పాండు శర్మ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. బుధవారం ఆలయ సంప్రోక్షణ అనంతరం ప్రత్యేకంగా అభిషేకం నిర్వహించి భక్తులకు దర్శనం కల్పిస్తామన్నారు. ప్రతీ పౌర్ణమిని పురస్కరించుకుని జరిగే గిరిప్రదక్షిణ కార్యక్రమం చంద్రగ్రహణం నేపథ్యంలో ఉదయం 5.30గంటలకు నిర్వహిస్తున్నామని భక్తులు ఈ విషయాన్ని గమనించాలన్నారు.

## పాంబండ రామలింగేశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కింపు..

**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (మార్చి 02):** కుల్కచర్ల మండల పరిధిలోని బండవేల్కిచర్ల శివారులో కొలువైన పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కింపు సోమవారం ఆలయ కార్యనిర్వాహక అధికారి బాల నర్సయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. హుండీ లెక్కింపగా రూ. 2,01,853 భక్తులు కానుకగా వేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలొ పర్యవేక్షకులు ప్రణీత్ కుమార్, మాజీ ఆలయ కమిటీ చేర్మెన్ మైపాల్ రెడ్డి, గ్రామ సర్పంచ్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి ఆలయ అర్చకులు దశరథం, పాండుశర్మ, శ్రీసాంబశివా సేవ సమితి సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

# ఖమేనీ హత్యను ఖండిస్తూ మౌలాలిలో ముస్లింల నిరసన ప్రదర్శన





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ హత్యను తీవ్రంగా ఖండిస్తూ సోమవారం సాయంత్రం మౌలాలిలో ముస్లింలు పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ చేపట్టారు. మౌలాలికి చెందిన పలువురు ముస్లింలు ఈ నిరసనలో పాల్గొని ఇజ్రాయెల్, అమెరికాకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చర్చలు జరుగుతున్న సమయంలోనే ఇజ్రాయిల్, అమెరికా ఇరాన్ లలోని సామాన్య ప్రజల నివాసాలపై యుద్ధవిమానాలతో దాడి చేసి అక్కడ అనేక మంది ప్రజలను బలిగొన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడిలో ఇరాన్ సుప్రీం లీడర్ 'ఖమేనీ' కన్నుమూయటం బాధాకరమన్నారు. ఆయన నివాసంపై దాడి చేసి ఆయనతో పాటు కుటుంబ సభ్యులను బలిగొనటం దారుణం, అనైతికమని ఈ దాడిని వారు తీవ్రంగా ఖండించారు. ఖమేనీ ఆత్మకు శాంతి కలగాలని వారు ప్రార్ధించారు.

# అభివృద్దే లక్ష్యంగా...

## ఎమ్ఇఎస్, కాలనీలో పలు సమస్యలను అడిగి తెలుసుకున్న రాజ్ జితేంద్రనాత్.



ఆల్వాల్, సూర్య (మేజర్ న్యూస్ ):ఆల్వాల్ సర్కిల్ పరిధిలోని ఎమ్. ఇ. ఎస్. కాలనీ లో మాజీ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాత్ కాలనీ వాసులతో కలసి పాదయాత్ర నిర్వహించారు. సోమవారం నిర్వహించిన ఈ పాదయాత్ర లో కాలనీ వాసులు ఎదురుకుంటున్న సమస్యలను నేరుగా అడిగితెలుసుకున్నారు. కాలనీ వాసులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా కాలనీ రోడ్లు లేక ఇబ్బందులను ఎదురుకుంటున్నామాని సి. సి. రోడ్ల నిర్మానానికి చొరవచూపాలని వారు ఆయనను కోరారు.స్పందించిన మాజీ కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్ అభివృద్దే లక్ష్యంగా పూర్తి స్థాయిలో కాలనీ లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమం లో కె.. చంద్ర శేఖర్ రెడ్డి (అధ్యక్షుడు), రాజి రెడ్డి, రమేష్, బాల్ రెడ్డి, సుబ్బారావు, కృష్ణ మూర్తి, రవీందర్ రెడ్డి, రంగారెడ్డి, లక్ష్మారెడ్డి, ప్రతాప్, శంకర్, సుజాత, భాను, దివ్య, శ్వేత, లత, రాధ, సరస్వతి, హరిత తదితరులు ఉన్నారు.అనంతరం నువుతానంగా ఎన్నికైన కానిషిపురం కాలనీ సంక్షేమ సంఘం కాలనీ సభ్యులు కాలనీ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి (అధ్యక్షులు ), జనరల్ సెక్రటరీ ఎ. అరుణ్ కుమార్, సంతోష్ రెడ్డి, సాయి బాబా, ప్రభాకర్, ప్రతినిధులను అభినందించి వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కాలనీ సంక్షేమ్తానికి ఎలాంటి సహాయం కావాలన్నా మా మద్దతుగా ఉంటుందని రాజ్ జితేంద్ర నాథ్ వారికి మద్దతునిస్తామని తెలిపారు.కార్యక్రమం లో వారిని అభినందించారు., వారికి నా నిరంతర మద్దతుకు హామీ ఇచ్చాను.కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, నవీన్, వెంకటేష్, స్వామి, సందీప్ రెడ్డి, వెంకట్ గౌడ్,ఇతర పార్టీ నాయకులు హాజరయ్యారు.

## రంగుల పండుగ హుషారు.. కంట్రీక్లబ్‌లో షి'కారు'- చారిత్రాత్మకం.. హోలీ పిచ్‌కారీ కారు ఆవిష్కరణయువ కళాత్మక ప్రతిభకు పురస్కారం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ప్రతిభకు తోడ్పాటు అందిస్తూ.. ప్రపంచ ఆకాంక్షలతో పండుగ ఆనందాల్ని అనుసంధాల మేళవింపునకు గుర్తుగా కంట్రీ క్లబ్ హైదరాబాద్ వినూత్నంగా హోలీ పిచ్‌కారీ కారు ఆవిష్కరించింది. బుధవారం నాడు బేగంపేట లో ని పోలీస్ హాకి స్టేడియంలో కంట్రీ క్లబ్ రంగ్ బసంత్ 2026 తో పాటు దేశ వ్యాప్తంగా అన్ని నగరాల్లో హోలీ వేడక జరుపుకుంటున్న సందర్భంగా సోమవారం కంట్రీ క్లబ్ చైర్మన్ వై. రాజీవ్ రెడ్డి , నటి పూనమ్‌కౌర్, మినీ కార్ డిజైనర్, గిన్నిస్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ కన్యాబోయిన సుధాకర్ లతో ఈ హోలీ పిచ్ కారి కారును ఆవిష్కరించారు. అదే విధంగా వీరు చలో పట్టాయా విఐపీ ఇంటర్నేషనల్ మెంబర్‌షిప్ కార్డ్‌ను కూడా ఈ గ్రాండ్ ఆవిష్కరణలో భాగంగా విడుదల చేశారు.ఇదొక అద్భుతమైన ప్రయోగం: రాజీవ్‌రెడ్డి, పూనమ్ కౌర్'ఈ సందర్భంగా కంట్రీ క్లబ్ చైర్మన్ వై. రాజీవ్ రెడ్డి మాట్లాడుతూ ఇది ఒక అద్భుతమైన ప్రయోగం అని పేర్కొన్నారు. ఈ సారి హోలి నిర్వహణ సృజనాత్మకత, గుర్తింపు అంతర్జాతీయ దృక్పధాన్ని మిళితం చేసే వేడుకలకు నాంది పలుకుతుంది' అని అభిప్రాయపడ్డారు. తమ కంట్రీ క్లబ్ సుధాకర్‌ను సంవత్సరాల క్రితమే గుర్తించి ప్రోత్సహించిందని అది తమకు గర్వకారణమని అన్నారు. విభిన్న రంగాలలో యువతకు ఉన్న అసాధారణ ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేందుకు తాము దశాబ్దాలుగా నిబద్ధతతో కృషి చేస్తున్నామని, క్రీడలు, వినోదం సృజనాత్మక కళలలో తమ కంట్రీ క్లబ్ హాస్పిటాలిటీ హాలిడేస్ లిమిటెడ్ ప్రతిభ కలిగిన విజేతలకు స్థిరమైన వేదికను అందిస్తోందని ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా అందాల నటి పూనమ్ కౌర్ మాట్లాడుతూ పిచ్‌కారీ కారు వైవిధ్యభరితంగా ఉందని కొనియాడారు. సృజనాత్మకత ఉన్న కళాకారులకు ప్రోత్సాహం అత్యవసరమని అన్నారు. గత కొన్నేళ్లుగా అటువంటి వేదికను అందిస్తున్నందుకు కంట్రీక్లబ్‌కు ఆమె ధన్యవాదాలు తెలిపారు. సుధాకర్ మాట్లాడుతూ కళాత్మక సాంస్కృతిక నైపుణ్యాన్ని ప్రోత్సహించడంలో క్లబ్ తన నిబద్ధతను ఎప్పటికప్పుడు బలోపేతం చేస్తూవస్తోందన్నరు.కంట్రీక్లబ్... సుధా'కార్స్' అనుబంధందేశవిదేశాల్లో సూక్ష్మ




వాహనాలను రూపొందించడంలో ప్రసిద్ధి చెందిన సుధాకర్ ఈ వైవిధ్యభరిత కారును రూపొందించి బహుమతిగా ఇచ్చారు. అంతకుముందు, సుధాకర్ కంట్రీ క్లబ్ కోసం ఐకానిక్ థీమ్ కార్లను రూపొందించారు, వాటిలో క్రికెట్ లెజెండ్ కపిల్ దేవ్‌తో కలిసి సిఎండి ప్రారంభించిన అద్భుతమైన క్రికెట్ బాల్ కార్ కూడా ఉంది అతని వినూత్న ఆటోమొబైల్ కళాత్మకత విస్తృత ప్రశంసలకు నోచుకోవడంతో పాటు ప్రతిష్టాత్మక గుర్తింపును పొందింది. కొత్తగా ఆవిష్కరించిన ఈ హోలీ పిచ్‌కారీ కారు కేవలం సృజనాత్మక ప్రదర్శన మాత్రమే కాదు ఆవిష్కరణలను పెంపొందించడం, ప్రత్యేకమైన ప్రతిభను గుర్తించడం సామాజిక ధృక్పధంతో వేడుకలను మేళవించడం అనే కంట్రీ క్లబ్ ఉద్దేశ్యాలకు ప్రతీక.

## పలు సమస్యల పరిష్కారానికి శ్రీశైలం గౌడ్‌ను కలిసిన కాలనీ ప్రతినిధులు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సూరారం డివిజన్ పరిధిలో గల కృష్ణానగర్, భవాని నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు తమ కాలనీల సమస్యలపై సోమవారం మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ను కలిశారు. కాలనీల్లో అంతర్గత రోడ్లు దెబ్బతిన్నాయని, డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అసోసియేషన్ సభ్యులు వివరించారు. రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలను పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా నియోజకవర్గానికి చెందిన పలువురు వివిధ శుభకార్యాల ఆహ్వాన పత్రికలను ఆయన నివాసంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు బషీరుద్దీన్, గణేష్ రెడ్డి, నాగరాజు చారి, కలీం, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## టిమ్ డ్రేపర్ నెట్‌వర్క్ మద్దతుతో డ్రాపర్ స్టార్టప్ హబ్ హైదరాబాద్ 20గా ప్రారంభం కో-వర్కింగ్‌ను దాటి యాక్సిలరేషన్ దశలోకి ప్రవేశం ఇక హైదరాబాద్‌కు కొత్త ప్రారంభ దశ పెట్టుబడులే



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హైదరాబాద్ స్టార్టప్ పరిసర వ్యవస్థకు ముఖ్యమైన ఊతంగా, ఇప్పటి వరకు ఉన్నటువంటి డ్రాపర్ స్టార్టప్ హౌజ్ హైదరాబాద్ సంస్థ ఇప్పుడు అధికారికంగా పేరు మార్చుకుని డ్రాపర్ స్టార్ట్‌అప్ హబ్ హైదరాబాద్ గా మారింది. సిలికాన్ వ్యాలీ వెంచర్ క్యాపిటలిస్ట్ టిమ్ డ్రాపర్ స్థాపించిన గ్లోబల్ డ్రేపర్ నెట్‌వర్క్ మద్దతుతో ఈ హబ్ ప్రారంభ దశ లోనే పెట్టుబడులు మరియు యాక్సిలరేషన్ వ్యూహాన్ని ప్రకటించింది. హబ్ మొత్తం 20 ప్రారంభ దశ స్టార్టప్‌లలో పెట్టుబడులు పెట్టాలని ప్రణాళిక వేసింది. ఒక్కో స్టార్టప్‌కు రూ.50 లక్షల నుండి రూ. 50 కోట్ల వరకు పెట్టుబడి అందించనుంది. ఇది కో-వర్కింగ్, కో-లివింగ్ మోడల్ నుండి పెట్టుబడి ఆధారిత యాక్సిలరేటర్ ప్లాట్‌ఫారమ్‌గా మార్పును సూచిస్తోంది. హైదరాబాద్ గచ్చిబౌలిలో నిర్వహించిన సమావేశంలో సహ వ్యవస్థాపకులు చైతన్య, సాయి కృష్ణ, దీపిక మాట్లాడుతూ "మేము కమ్యూనిటీ బిల్డింగ్ దశను దాటి, నిర్మాణాత్మక యాక్సిలరేషన్ దిశగా అడుగులు వేస్తున్నాం. ప్రారంభ దశ వ్యవస్థాపకులను గుర్తించి, వారికి మార్గనిర్దేశం చేసి, పెట్టుబడులు పెట్టడం మా లక్ష్యం. హైదరాబాద్ స్టార్టప్ క్యాపిటల్ పైప్‌లైన్‌ను బలోపేతం చేయడంలో ఇది కీలకమైన అడుగు" అని అన్నారు. టిమ్ డ్రాపర్ స్థాపించిన గ్లోబల్ డ్రేపర్ ఏకో సిస్టమ్ పరిధిలో ఈ హబ్ పనిచేస్తోంది. టిమ్ డ్రేపర్ ప్రారంభ దశలో పెట్టుబడులు పెట్టిన సంస్థల్లో టెల్‌సా, స్కై పే , కోయిన్ బాసే, రాబిన్‌హుడ్, బైదు, స్పెస్ ఎక్స్ ఉన్నాయి. హబ్ నుంచి వెలువడే స్కేలబుల్ స్టార్టప్‌లకు గ్లోబల్ డ్రేపర్ నెట్‌వర్క్ మద్దతు అందించడానికి ఆసక్తి వ్యక్తం చేసింది.ప్రఖ్యాత వ్యాపార వేత్త , ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్ ఆర్కిటెక్ట్ అజిత్ రంగ్నేకర్ మాట్లాడుతూ బెంగళూరులో ఎకోసిస్టమ్ దశాబ్దాలుగా సహజంగా అభివృద్ధి చెందగా, హైదరాబాద్ ఇప్పుడు నిర్మాణాత్మక ఇన్నోవేషన్ మౌలిక సదుపాయాలను చైతన్యపూర్వకంగా నిర్మిస్తున్నదని పేర్కొన్నారు. హబ్‌కు మెంటర్ మరియు సలహాదారుగా ఉన్న వివేక్ వర్మ మాట్లాడుతూ, "హైదరాబాద్ ఒక కీలక మలుపు దశలో ఉంది. నగరానికి ప్రతిభ, పరిశోధన లోతు, అమలు సామర్థ్యం ఉన్నాయి. ఇప్పుడు అవసరమయ్యేది నిర్మాణాత్మక ప్రారంభ దశ రిస్క్ క్యాపిటల్ మరియు క్రమశిక్షణ గల మెంటర్‌షిప్. మా లక్ష్యం కేవలం స్టార్టప్‌లకు నిధులు అందించడం కాదు పెట్టుబడులకు సిద్ధమైన వ్యవస్థాపకులను తీర్చిదిద్దడం" అన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఎకోసిస్టమ్ నాయకులు పాఠశాలలు, కళాశాలలలో నిర్మాణాత్మక వ్యాపార శిక్షణను విస్తరించడం, సైన్యం వంటి సంస్థల నుంచి మారుతున్న వృత్తిపరులకు స్టార్టప్ మార్గాలను సృష్టించడం, స్టార్టప్ విజయాన్ని కేవలం విలువల ఆధారంగా కాకుండా ప్రభావ సూచికల ఆధారంగా పునర్వ్యాఖ్యానించడం అవసరమని సూచించారు. ఈ మార్పు ద్వారా హబ్ భారత ఇన్నోవేషన్ రంగంలో కీలక ప్రారంభ దశ ప్రేరక శక్తిగా ఎదగాలనే లక్ష్యంతో గ్లోబల్ డ్రేపర్ నెట్‌వర్క్‌ను వినియోగించుకోనుంది.

## కాలాన్ని గెలిచిన స్నేహం పూర్వ విద్యార్థుల 33 సంవత్సరాల రీయూనియన్!

ముషీరాబాద్ మేజర్ న్యూస్ :1890 లో స్థాపించిన మిసెస్ ఎ వి యన్ కాలేజీ విశాఖపట్నం . స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు, నోబెల్ అవార్డ్ గ్రహీత సార్ సి వి రమణ్, పద్మ విభూషణ్ ప్రొఫెసర్ సి ఆర్ రావు, విశాఖ స్టీల్ ప్లాంట్ యోధుడు తెన్నేటి విశ్వనాథము, మహా నటుడు ఎస్ వి రంగారావు వంటి మహా మహులు చదువుకొన్న ఈ కాలేజీ లో మేము చదువుకొని అందరూ మంచి జీవితం గడిపడానికి, స్నేహితులుగా ఉండడానికి కారణం ఈ కాలేజీ అని , కాలేజీ యాజమాన్యంకు , గురువులకు మా అందరి ధన్యవాదములు అని కలసిన పూర్వ విద్యార్థులు ముక్త కంఠంతో చెబుతున్నారు. గత 3 రోజులుగా హైదరాబాద్లో పూర్వ విద్యార్థులు అమెరికా నుండి సురేష్ , యం పి రాజు , జగన్, గాంధీ , సింగపూర్ నుండి శేషు,సిడిఎక్ డైరెక్టర్ మూర్తి, డాక్టర్ గంగాధర్, ఐ ఎల్ యన్ రావు, ఈనాడు సింగ్, జార్జ్, రవి, శ్రీనివాస్ రావు, చక్రవర్తి, నాయుడు , భరత్, హరి, శేఖర్, రాజు, నూకల మూర్తి, పామర్తి మున్నగు వారు అందరూ కలిసి పాత జ్ఞాపకాలు గుర్తు చేసుకుని , 33 సంవత్సరాల 1993 బియస్సి బ్యాచ్ రీయూనియన్ అని , ప్రతి రెండు సంవత్సరాలకు ఒక సారి కలసుకొని సమాజ సేవలు అందించాలని నిర్ణయం తీసుకున్నాము అని పూర్వ విద్యార్థుల అధికార ప్రతినిధి గణేష్ బాబు తెలిపారు.

## వైభవంగా అయ్యప్ప స్వామి ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 286 కుత్బుల్లాపూర్ డివిజన్ 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని శ్రీ రాఘవేంద్ర కాలనీలోని శ్రీ హరిహర క్షేత్రం అయ్యప్ప స్వామి దేవాలయం ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు సోమవారం అత్యంత వైభవపేతంగా నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానంతో బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి ప్రత్యేక అతిథిగా హాజరై స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో భక్తులకు ఆధ్యాత్మిక అనుభవం కల్పించే విధంగా ప్రత్యేక అర్చనలు, హారతి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి మాట్లాడుతూ భక్తులందరి మీద అయ్యప్ప స్వామి కృపాకటాక్షాలు ఉండాలని ఆకాంక్షించారు. అలాగే భక్తులు, ఆలయ కమిటీ, స్థానిక ప్రజల మధ్య ఐక్యత మరింత బలోపేతం కావడానికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు నారాయణ, కృష్ణా రెడ్డి, రాములు గౌడ్, సతీష్, ఎం. కోటేశ్వరరావు, సోలార్ శ్రీనివాస్, ప్రవీణ్ రెడ్డి, మహీందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్ గౌడ్, బాలరాజు, రవీందర్ రెడ్డి, అరుణ్, మల్లేష్ గౌడ్, ఉపేంద్ర, నర్సింహా రెడ్డి, సతీష్ చక్రవర్తి, బాపన్న, రాజారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, మాధవ్ రెడ్డి, కృష్ణా రావు, సాయి బాబా, నార్లకంటి ప్రతాప్, కూన శ్రావణ్ గౌడ్, బాసుపల్లి సందీప్ గౌడ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ హరిహర క్షేత్రం అయ్యప్ప దేవాలయ ద్వితీయ వార్షికోత్సవం

జీడిమెట్ల మేజర్ న్యూస్ : 132వ జీడిమెట్ల డివిజన్ శ్రీ రాఘవేంద్ర కాలనీలోని శ్రీ హరిహర క్షేత్రం అయ్యప్ప దేవాలయ ద్వితీయ వార్షికోత్సవం వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హరిహరసుతుడు అయ్యప్ప స్వామి కృపాకటాక్షాలు భక్తులందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ అభివృద్ధికి స్థానికుల సహకారం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు కె. కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్, సలహాదారులు మల్లేష్ గౌడ్, శ్రీకాంత్, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నారాయణ, ప్రధాన కార్యదర్శి ఉమాపతి, నాయకులు కుంటా



సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, కాలే నాగేష్, నరేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సమ్మయ్య నేత, ఎల్లా గౌడ్, కాలే గణేష్, బాల మల్లేష్, వెంకటేష్ నాయి, కేపీ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# జలమండలిలో కాగిత రహిత కార్యకలాపాలు

## ఈ- ఆఫీస్ ప్రారంభించిన ఎండీ అశోక్ రెడ్డి



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): జలమండలి అన్ని కార్యాలయాల్లో ఈ-ఆఫీస్ వ్యవస్థను పూర్తిగా అమలు చేయాలని ఎండీ అశోక్ రెడ్డి తెలియజేశారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ఈ-ఆఫీస్ ను అన్ని విభాగాలలో అమలు చేస్తున్నట్లు.. దీనివల్ల కార్యాలయాల్లో సామర్థ్యం, పారదర్శకత, బాధ్యతతో పాటు సేవల ప్రమాణాలు మెరుగుపడనున్నాయని ఆయన అన్నారు.సోమవారం జలమండలి ప్రధాన కార్యాలయంలో జేఎండీ మయాంక్ మిట్టల్ తో కలిసి ఈ-ఆఫీస్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ.. ఈ-ఆఫీస్ విధానం ద్వారా ఫైళ్ల సత్వర పరిష్కారం సాధ్యమవుతుందని, అలాగే పరిపాలనలో జవాబుదారీతనం పెరుగుతుందని పేర్కొన్నారు. ఇక నుంచి ప్రతి ఫైలు మాన్యువల్ గా స్వీకరించడం జరగదని ఈ-ఆఫీస్ ద్వారా పంపించాలని అధికారులతో అన్నారు.ఈ-ఆఫీసులో స్కాన్ చేసి భద్రపరచడమే కాకుండా వివిధ విభాగాలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని ఈ ఆఫీసులో పొందుపరచడం జరుగుతుందని, సంబంధించిన అధికారి ఎవరైనా వారి విభాగపు ఫైల్స్ ఈ-ఆఫీసులో సరిచూసుకునే వెసులుబాటు ఉండడంతో పరిపాలన సులభతరం అవుతుందని అన్నారు. తొలుతగా ప్రధాన కార్యాలయంలో అన్ని కార్యకలాపాలను ఈ-ఆఫీస్ లో నిర్వహిస్తామని.. విడతల వారీగా అన్నీ డివిజన్ లలో ఈ విధానాన్ని అమలు చేస్తామని ఎండీ వివరించారు.

**ఈ-ఆఫీస్ అమలు ముఖ్య ఉద్దేశాలు:** 1. ఫైల్ చలనం.. వ్యవస్థ డిజిటలైజేషన్: సాంప్రదాయ మాన్యువల్ ఫైల్ చలనం విధానాన్ని పూర్తిగా డిజిటల్ గా నిర్వహిస్తారు. అన్ని ఫైళ్లు ఈ-ఆఫీస్ ప్లాట్‌ఫామ్ ద్వారా ఎలక్ట్రానిక్ రూపంలో సృష్టించబడుతూ, ప్రాసెస్ చేయబడి, పంపబడుతూ, భద్రపరచబడతాయి. దీంతో భౌతిక ఫైళ్లపై ఆధారపడాల్సిన అవసరం ఉండదు.

**2. పేపర్ వినియోగం తగ్గింపు:** డిజిటల్ డాక్యుమెంటేషన్, ఈ-నోటింగ్ మరియు డిజిటల్ అనుమతుల ద్వారా పేపర్ వినియోగాన్ని గణనీయంగా తగ్గించడమే లక్ష్యం. ఇది పర్యావరణ పరిరక్షణకు తోడ్పడటమే కాకుండా వ్యయ నియంత్రణకు దోహదపడుతుంది.

**3. వేగవంతమైన అనుమతులు.. నిర్ణయాలు:**
ఎలక్ట్రానిక్ ఫైల్ రూటింగ్, ఆటోమేటెడ్ వర్క్‌ఫ్లో ద్వారా ఫైళ్లు ఆలస్యం లేకుండా వేగంగా ప్రాసెస్ చేయబడతాయి. అధికారులు తమ కార్యాలయ వ్యవస్థల ద్వారా ఫైళ్లను సమీక్షించి, ఆమోదం ఇవ్వగలరు. దీంతో నిర్ణయాల ప్రక్రియ వేగవంతమవుతుంది.

**4. ఫైళ్ల రియల్-టైమ్ ట్రాకింగ్:** ప్రతి దశలో ఫైళ్ల స్థితిని రియల్-టైమ్‌లో పర్యవేక్షించవచ్చు. ఫైల్ ఎక్కడ పెండింగ్‌లో ఉందో, ఎవరితో ఉందో, ఎంత కాలంగా ఉందో స్పష్టంగా తెలుసుకోవచ్చు. దీని ద్వారా ఆలస్యాలు తగ్గుతాయి.

**5. పారదర్శకత, ఆడిట్ సౌలభ్యం:** కొత్త ఫైల్ సృష్టి, నోటింగ్, ఫార్వార్డింగ్, ఆమోదం లేదా మార్పులు వంటి ప్రతి చర్య డిజిటల్ టైమ్‌స్టాంప్, వినియోగదారుడి వివరాలతో రికార్డు చేయబడుతుంది. ఇది పూర్తి ఆడిట్ ట్రైల్‌ను నిర్ధారించి బాధ్యతాయుత పరిపాలనకు దోహదం చేస్తుంది.

**6. కార్యాలయ విధానాల ప్రమాణీకరణ:** ఈ-ఆఫీస్ ప్లాట్‌ఫామ్ ద్వారా అన్ని విభాగాల్లో ఒకే విధమైన ప్రమాణిత విధానాలు అమలవుతాయి. ఫైల్ నిర్వహణలో ఏకరీతి విధానం పాటించవచ్చు.

విభాగానికి లభించే ముఖ్య ప్రయోజనాలు:

కార్యనిర్వహణ సామర్థ్యం పెరుగుతుంది.

ఫైళ్ల ప్రాసెసింగ్ సమయం తగ్గుతుంది.

రికార్డు నిర్వహణ మెరుగుపడుతుంది.

భద్రమైన డిజిటల్ నిల్వతో పాటు అవసరమైనప్పుడు సులభంగా తనిఖీ చేసుకునే అవకాశం.

విభాగాల మధ్య సమన్వయం మెరుగుపడుతుంది.

ఈ-ఆఫీస్ వ్యవస్థ అమలు పారదర్శక, సమర్థవంతమైన, సాంకేతిక ఆధారిత పరిపాలన పట్ల కట్టుబాటుకు నిదర్శనం.

ఈ కార్యక్రమంలో పర్సనల్ డైరెక్టర్ మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, రెవెన్యూ సీజీఎం కిరణ్ కుమార్ లతో పాటు రెవిన్యూ, ఐటీ విభాగపు అధికారులు పాల్గొన్నారు.

# వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించడం తప్పనిసరి : ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ లక్ష్మీ






మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించడం తప్పనిసరి అని ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ లక్ష్మీ అన్నారు. సోమవారం నేరేడ్ మెట్ వాయుపురిలో హెల్మెట్ వినియోగంపై వాహనదారులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారుల్లో రోడ్డు భద్రతపై మరింత చైతన్యం కల్పించేందుకు మల్కాజ్ గిరి పోలీస్ కమిష నర్ అవినాష్ మహంతి సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. హెల్మెట్ ధరించకుండా ప్రయాణిస్తున్న బైక్ రైడర్లను ఆపి, ముందుగా కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామని ఆమె చెప్పారు. ప్రమాదాల సమయంలో హెల్మెట్ వారి ప్రాణాలను ఎలా రక్షిస్తుందో వివరించి అవ గాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పా టు చేసిన 'హెల్మెట్ బ్యాంక్' ద్వారా హెల్మెట్ లేని వాహన దారులకు తాత్కాలికంగా ఒక హెల్మెట్‌ను అందజేస్తున్నామ న్నారు. వారు సాయంత్రం వరకు ఆ హెల్మెట్‌ను ఉపయో గించి, వెంటనే కొత్త హెల్మెట్ కొనుగోలు చేసి, ఆ తర్వాత పోలీసులు వద్ద నుంచి తీసుకున్న హెల్మెట్‌ను తిరిగి డిపాజిట్ చేయాల్సి ఉంటుందన్నారు. ఈ విధానం ద్వారా రైడర్లలో బాధ్యతను పెంపొందించడమే తమ లక్ష్యమన్నారు. కమిష నరేట్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో ఈ అవగాహన కార్యక్రమా న్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్ గిరి ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి, సీఐ నర్సింహా, ఎస్ ఐలు వెంకట్రా మిరెడ్డి, రవికుమార్ రెడ్డి, సూర్యనాయక్ ట్రాఫిక్ కానిస్టేబు ళ్ళు పలువురు పాల్గొన్నారు.

# జన ఔషధ పథకం పేద, మధ్య తరగతి ప్రజలకు ఓ వరం

## - మాజీ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి

మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన జన ఔషధ పథకం పేద, మధ్య తరగతి ప్రజలకు ఒక వరమని వినాయక్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి అన్నారు జన్ ఔషధ దివస్ సందర్భంగా సోమవారం నేరేడ్ మెట్ కేంద్రం ఆవరణలో బీజేపీ రాష్ట్ర నాయకులు గోపు రమణారెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె, ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించా రు. అనంతరం క్యానం రాజ్యలక్ష్మి మాట్లా డుతూ పేదలకు వైద్య సేవలను ముంగిట తేవాలని, తక్కువ ఖర్చుతో మందులు లభ్య మయ్యేలా జన ఔషధ కేంద్రాలు ఉపయోగ పడుతున్నాయన్నారు. ముఖ్యంగా మల్కా జిగిరికి చెందిన మాజీ సైనికుడు, బిజెపి సీనియర్ నేత గోపు రమణారెడ్డి ఆధ్వర్యం లో రాష్ట్ర వ్యాప్తంగా అనేక పట్టణాలలో జన ఔషధి కేంద్రాలను విరివిగా ఏర్పాటు చేయ డం జరిగిందని తెలిపారు. తద్వారా ఆయా జన్ ఔషధ కేంద్రాల ద్వారా జనరిక్ మందుల ను తక్కువ ధరకే అందజేస్తున్నారని దీంతో వేలాది కుటుంబాలు డబ్బు ఆదా చేసుకుం టున్నా యని ఈ సందర్భంగా ఆయన సేవా నిరతిని ఆమె అభినందించారు. ఈ వైద్య శిబిరంలో కిమ్స్ ఆసుపత్రి వైద్య బృందం వైద్య సేవలు అందజేశారు. సుమారు 150 మందికి



బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించా మని, అవసరమైన వారికి ఉచితంగా మందు లను పంపిణీ చేయడంతో పాటు మహిళ లకు సానిటరీ ప్యాడ్స్ అందజేశామని ఈ కార్యక్రమ నిర్వాహకుడు గోపు రమణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వినా యక్ నగర్ డివిజన్ మాజీ అధ్యక్షుడు ఓం ప్రకాష్, సాయిసురేష్, గోపాల్, తెలంగాణ రాష్ట్ర నోడల్ ఆఫీసర్ సౌరభ్ జాషువా, జన్ ఔషధ సిబ్బంది, కిమ్స్ హాస్పిటల్ డాక్టర్ గాయత్రి, వారి బృందం పాల్గొన్నారు.

# 'మైనంపల్లి' సహకారంతో బాక్స్ డ్రైనేజీ నిర్మాణం : కాంగ్రెస్ నేత వెంకటేష్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు సహకారంతో వివిధ కాలనీలలో ఒక కోటి రూపాయల ఖర్చుతో బాక్స్ డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభానికి నోచుకోవడం సంతోషం గా ఉందని కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి బీ బ్లాక్ అధ్యక్షుడు తుమ్మల్ల వెంకటేష్ యాదవ్ అన్నారు. సోమవారం ఆయన, మిర్యాలగూ డ 181 డివిజన్ లోని రాజా శ్రీనివాస్ నగర్, రాజానగర్, వెంకటాద్రి నగర్ ఈ కాలనీలకు సంబంధించిన బాక్స్ డ్రైనేజీ నిర్మాణ పను లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ ప్రతి యేటా వర్షాకాలంలో రాజా శ్రీనివాస్ నగర్, రాజానగర్, వెంకటాద్రి నగర్ కాలనీలు జలదిగ్బంధనమై స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నార ని, ఈ సమస్యను తాము గతంలో మల్కాజ్ గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు దృష్టికి తీసుకుని వెళ్లడంతో ఆయన సానుకూలంగా స్పందించారని చెప్పారు. మైనంపల్లి చొరవ ప్రత్యేక కృషి వల్లనే జీహెచ్ ఎంసీ ఒక కోటి రూపాయలు మంజూరు చేశారని తెలిపారు. హన్మంతరావు ఆదేశాలు మేరకు ఈ రోజు కాలనీ వాసులతో కలిసి బాక్స్ డ్రైనేజీ పనులు ప్రారంభించుకోవటం సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పాలనలో తమ కాలనీలో దీర్ఘకా లిక సమస్యలను పరిష్కరించిన మల్కాజ్ గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావుకు ఈ సందర్భంగా కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గౌతంనగర్ డివిజన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమా ర్, సీనియర్ నాయకులు పివి సత్యనారాయ ణ, సిరిగిరి రాజు, శ్రీకాంత్ యాదవ్, రాజు, వినయ్, కాలనీ వాసులు వెంకటేశ్వర్‌రావు, రాకేష్, లక్ష్మణరావు, పాపి రెడ్డి, లవకుమార్, సింగర్, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# హోలీ స్పిరిట్ ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు

## - విద్యార్థులు క్రమశిక్షణతో ఎదగాలి - జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, ఎంఈఓ లక్ష్మణ్ నాయక్



షాబాద్, మేజర్ న్యూస్ (మార్చి 02) విద్యార్థులు క్రమశిక్షణతో ఎదిగి తల్లిదం డ్రులకు, ఉపాధ్యా యులకు మంచి పేరు తీసుకురావాలని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి తెలిపారు. సోమవారం షాబాద్ మండలంలోని హోలీ స్పిరిట్ ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, షాబాద్ మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల దశ నుండి విద్యార్థులు చదువులోనూ, క్రీడలలోనూ అత్యుత్తమ ప్రదర్శనలు కనబరిచి పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షాబాద్ గ్రామ సర్పంచ్ గుండాల అశోక్, ఉప సర్పంచ్ దండు రాహుల్, ప్రిన్సిపాల్ సిస్టర్ సంగీత, సిస్టర్ సుశీల, ఫాదర్ భరత్, షాబాద్ మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, గుర్రాల విష్ణువర్ధన్ రెడ్డి,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.